# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 09, ఆగష్టు 2023     16 పేజీలు




2వ పేజీలో...

## ఖమ్మం సీటీసీ ప్రిన్సిపల్‌గా సుభాష్ చంద్రబోస్

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటీ పోలీస్ ట్రైయినింగ్ సెంటర్ (సీటీసీ) ప్రిన్సిపల్‌గా సుభాష్ చంద్రబోస్‌ను పోలీసు ఉన్నతాధికారులు నియమించారు. ఈ మేరకు మంగళవారం సీటీసీ ప్రిన్సిపల్‌గా నియామకం ఉత్తర్వులు వెలువడ్డాయి.

2వ పేజీలో...



## కలవని.. మనసులు

**నియోజకవర్గంలో హస్తంకు దూరంగా పొంగులేటి అనుచరులు**

**'మధిర' హస్తంలో ఆ నలుగురే అన్న రీతిలో పరిస్థితి**

**లక్ష్యం కోసం 'కలిసి' సెగ్మెంట్‌పై దృష్టి సారించకుంటే ముప్పేనా?**

మధిర, ప్రభాతవార్త

జిల్లా రాజకీయాల్లో పెనుమార్పులకు అవకాశం కల్పించేలా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరడంతో ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో జోష్ వచ్చిందన్న ప్రచారం రాజకీయ మేధావుల అభిప్రాయం. ఇంతవరకు బాగానే ఉన్నా మధిర నియోజకవర్గంలోనూ మిగిలిన ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది సెగ్మెంట్లలలో పొంగులేటి అనుచరవర్గం నాయకులు అభిమానులు ఇంకా కాంగ్రెస్‌పార్టీకి మానసికంగా దగ్గరకాక పోవడం కనిపిస్తోంది. భారీ ఎత్తున ఖమ్మంలో నిర్వహించిన సభలో ఉమ్మడి జిల్లాతో పాటు పరిసర జిల్లాల నుండి భారీగా తరలివచ్చిన 'శ్రీనన్న' అనుచరగణం నాయకునిగా ఆయన బలాన్ని, జిల్లాలో పదిసీట్లపై గెలుపు నమ్మకాన్ని కలిగించేలా అధినాయకత్వానికి నమ్మకాన్ని ఇచ్చాయనడంలో సందేహం లేదు. అయితే నాయకులు మాత్రమే కండువాలు కప్పుకున్నారు తప్ప మండలాల్లో గ్రామాల్లో శ్రేణులలో ఇప్పటివరకు సఖ్యత,సానుకూలత వాతావరణ పరిస్థితిని కల్పించేలా అధినాయకులు అడుగులు వేయకపోవడం స్థబ్దతకు కారణంగా మారింది.



## ప్రజల భాగస్వామ్యంతోనే.. అభివృద్ధి

**రూ.5.27 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి**

**-నగరాభివృద్ధిలో భాగంగానే కోట్ల రూపాయల నిధులు మంజూరు**

**-రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

2లో...

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలో ఎస్‌డీఎఫ్, సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 17వ డివిజన్ శ్రీనివాస్ నగర్ గీతాంజలి పాఠశాల వద్ద రూ.2కోట్లతో నిర్మించనున్న సీసీ డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద రూ.1.05కోట్లతో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ఆర్టీఓ ఆఫీస్ వరకు సీసీ రోడ్, డ్రెయిన్, సైడ్ లైటింగ్ పనులను ప్రారంభించారు. 53వ డివిజన్ ఫ్రీడమ్ పార్క్ నందు రూ.42లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, చిన్న పిల్లల క్రీడాపరికరాలతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకప్పుడు ఖమ్మం నగరం విచ్ఛిన్న



మాట్లాడుతున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ప్రజల అభీష్టం మేరకే పాలేరు నుంచి పోటీ చేస్తా

**గోదావరి జలాలను పాలేరుకు తీసుకు రావాలన్నదే లక్ష్యం : మాజీ మంత్రి తుమ్మల**

నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయమని ఈ ప్రాంత ప్రజలు అందరూ కోరుతున్నారని వారి అభిష్టం మేరకు పోటీ చేస్తానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తాను చేసిన అభివృద్ధిని గ్రహించలేక పోవటం వలననే, గత ఎన్నికలలో తప్పు చేసామని ప్రజలు ఇప్పుడు భావిస్తున్నారని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి నందు కాంగ్రెస్ పార్టీకి చెందిన రామచంద్రాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మం ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు.

15లో



16వ పేజీలో...

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకం

**పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి...**

**అధికారులకు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాలు**



16వ పేజీలో...

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలి

**- రాష్ట్ర గురుకుల కార్యదర్శి డాక్టర్ నికోలస్**



16వ పేజీలో...

## నూతన మద్యం పాలసీ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నూతన మద్యం పాలసీ దరఖాస్తుల ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం బాబుక్యాంప్‌లోని ఆబ్కారీ కార్యాలయంలో దరఖాస్తుల ప్రక్రియను తనిఖీ చేశారు.

# కలవని మనసులు

## (మొదటి పేజీ తరువాయి..)

అలాగే ఇప్పటివరకు 'కాంగ్రెస్‌పార్టీ' సంస్థా గత నాయకత్వ బాధ్యతలకు సంబంధించిన అంశాలు కూడా 'ఐక్యత'తో పాటు రానున్న ఎన్ని కల పరిస్థితులను ప్రభావితం చేసేవిగా మారను న్నాయని చెప్పవచ్చు. జిల్లాలో ప్రధానంగా మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, సిఎల్‌పినేత భట్టివిక్రమార్కతో పొంగులేటి శ్రీనివాసరెడ్డిల మధ్య సమన్వయానికి కాంగ్రెస్ అధిష్టానం అడ్డంకులు తొలగించడంలో సఫల మైన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పదిస్థానాలను గెలుచుకోవాలన్న లక్ష్యం సాధించడానికి బలం బలహీనతలను శాసించే నాయకులను కార్యకర్తలను చైతన్యపరచడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమన్వయం చేయాల్సిన అవసరాన్ని నాయకత్వం గుర్తించకపోవడం గమనార్హం..

### 'మధిర హస్తం'లో ఆ నలుగురే అన్న రీతిలో పరిస్థితి :

'అన్ని కలిసి వస్తే మూలనున్నోడు కూడా మహారాజు' అవుతాడన్న నానుడికి తగ్గట్టుగా మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి ఉంది. 2009లో సుధీర్ఘకాలం తరువాత కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు భట్టి విక్రమార్క ద్వారా మధిర స్థానం నుండి ప్రాతినిధ్యం కల్పించారు. 2014,2018 గడిచిన రెండు సందర్భాల్లో గెలుపులు ఈ పార్టీకి నాయకుడు భట్టివిక్రమార్క పై ఈ ప్రాంత ప్రజలకు ఉన్న నమ్మకం మాత్రమే ఆయనను ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పించా యనడంలో సందేహం లేదు. ప్రత్యర్థి పార్టీ బలాబలాలు, రాజకీయంలో ఉన్న అనుభవంతో పాటు సామాజిక, రాజకీయ ఎత్తుగడలు, దూరదృష్టితో నియోజకవర్గానికి అభివృద్ధి బాటలు వేసిన స్థితి ఆయనకు కలిసివచ్చేవిగా మారడం మూడు విడతలుగా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించేందుకు దోహదపడిందనేది సుస్పష్టం. గత ఎన్నికల్లో పార్టీకి రాష్ట్రస్థాయిలో ప్రచారం చేసిన బాద్యతలను స్థానిక నాయకత్వం పై పెట్టుకుని ముందుకుసాగిన ఆయనకు చివరికి గెలుపు అందనంత దూరంలో ఉన్నదని గుర్తించాల్సిన స్థితిని ఆలస్యంగా గుర్తించి స్వయంగా ఆయనే రంగంలోకి దిగి గెలుపును తన పక్షానికి తిప్పుకోగలగడం ఆయన రాజకీయ చతురతకు నిదర్శనమే. ఈ గెలుపుతో ప్రతిపక్ష పార్టీ నాయకుడి హోదాతో రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గంగా ప్రస్తుతం మారింది. ఏఐసిసిలో ప్రత్యేక గుర్తింపును పొందడం ద్వారా రాహుల్‌గాంధీ స్ఫూర్తితో ప్రతినిధిగా ప్రజల్లోకి పీపుల్స్ మార్చ్‌తో సుధీర్ఘ పాదయాత్రను నిర్వహించిన భట్టివిక్రమార్కకు రాష్ట్రవ్యాప్తంగా శ్రేణులు దివంగత నేత మాజీ సిఎం వైస్.రాజశేఖర్‌రెడ్డితో పోల్చుతూ అదరణ చూపితే. ఇందుకు భిన్నంగా మధిర నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణుల్లో ఆయనకు ఆహ్వానం పలికేందుకు పట్టుమని వేయిమందిని సమకూర్చలేని స్థితి నెలకొన్నదనేది ఆయన అభిమానుల్లో నెలకొన్న నిరాశ నిస్పృహ. పార్టీపై, నాయకునిపై అభిమానంతో కష్టపడి పనిచేసే వారు వేళ్ళమీదలెక్కపెట్టగలిగితే వారి శ్రమను తమ ప్రతిభగా మరల్చుకునేలా నాయకులు మారారన్న విమర్శలు ఇటీవలి జరిగిన భట్టివిక్రమార్క ఆత్మీయ స్వాగత అభినందన సభలో వెలుగు చూసాయి. కనీసం ఎర్రుపాలెం మండలంలో ఆయనకు దక్కిన ఆదరణాభిమాన స్వాగతంతో పోల్చుకుంటే పదోవంతు కూడా శ్రేణులను సమాయత్తం చేయడంలో నాయ కత్వం వైఫల్యం చెందడం గమనించాల్సిన అంశం. నాయకత్వం పై ఉన్న అసంతృప్తా లేక అధినాయకునిగా ఉన్న భట్టి విక్రమార్క కొంతమంది అనుచరులుగా ఉన్నవారి పట్లనే చూపుతున్న విశ్వాసమా అనేది పక్కనపెడితే, గ్రూపుల కుమ్ములాటలు ఉండే కాంగ్రెస్‌లో సెగ్మెంట్‌లో ఏకగ్రూపుగా ఉన్న పార్టీ క్షేత్రస్థాయిలో బలహీనంగా మారుతున్నదన్న సంకేతాలు మాత్రం కొంతకాలం క్రితం వరకు బలంగా ప్రచారమయ్యాయి. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు స్వంతబలం మినహా అండగా నిలబడి ప్రతిపక్షపార్టీని ఎదురుదాడి చేసే నాయకత్వమే లేకపోవడం స్తబ్ధతకు కారణంగా మారిందని చెప్పవచ్చు. ఇందుకు పార్టీ చేపట్టిన ఏకార్యక్రమమైనా వేళ్లమీద లెక్కపెట్టేలా నాయకులు పాల్గొనడం, ప్రచారార్భాటాలు మాత్రమే విస్తృతంగా ఉండడం ప్రత్యక్ష ఉదాహరణలు. 'మధిర' ప్రజలు భట్టివిక్రమార్కపై పెట్టుకున్న అభిమానపు ఆశలు ఆయనను కాంగ్రెస్‌పార్టీలో ఉన్నతస్థితికి చేర్చేలా చేయగా, ఆయన స్థానాన్ని హోదాను ప్రతిభించేలా పార్టీ విస్తరణ, రెండోదశ నాయకత్వం సుస్థిరంగా లేకపోవడం, నాయకుడు ఎక్కడ ఉన్నా సరే ఆయనను అంటిపెట్టుకుని ఉండే కొద్దిమందికే సుధీర్ఘంగా ప్రాధాన్యత దక్కుతుండడంతో పాటు అవసరాల కోసం వచ్చి పనైనతరువాత పార్టీని వీడిపోయే వారికి అన్నింటిలో అందలం ఎక్కించడం పరిపాటిగా మారిందన్న అపవాదు ఉంది. ఈ క్రమంలో పార్టీకోసం పనిచేసే తొలినుండి పార్టీని అంటిపెట్టుకుని శ్రమించిన గతతరం నాయ కులను, అభిమానులను కనుమరుగు చేసేందుకు దోహద పడిందని పలువురు కరుడుగట్టిన కాంగ్రెస్ అభిమానుల ఆవేదనగా కొనసాగుతూనే ఉంది.

### లక్ష్యంతో కలిసి సమన్వయంతో పని చేయకుంటే అంతే :

'ఇంట గెలిచి రచ్చగెలవాలన్న' నానుడికి దూరంగా కలిసొస్తున్న కాలంతో స్థానాన్ని పదిలపర్చుకుంటున్న హస్తం పార్టీకి మూడుసార్లు ప్రజలు పట్టంకట్టినా, గడిచిన రెండువిడతలుగా నియోజకవర్గంపై సవతితల్లి ప్రేమలా ప్రజల మధ్య నాయకుడు వ్యవహరిస్తున్నారన్న విమర్శ బలంగా ఉంది. ఇదే పరిస్థితి ఉమ్మడి జిల్లాలోని నాయకత్వంలోనూ ఉందనేది సుస్పష్టం. ప్రజల్లో అధికారపార్టీపై ఉన్న విముఖను ప్రచారస్త్రంగా మలుచుకునే దిశగా హస్తం అడుగులు లేవనే వాదనకు 'జిల్లాలోని నాయకులంతా ఎక్కడివారక్కడే గప్‌చుప్' అన్న రీతిలో ఉండడం కనిపిస్తోంది. జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ కేడర్‌ను 'జగన్'రూపంలో వైసిపితో దూరం చేసుకున్న తరువాత తిరిగి 'పొంగులేటి' తో తిరిగి భర్తీ చేసుకునే అవకాశం వచ్చినా కలిసి అడుగేసేందుకు' సిద్దంగా లేకుండా పరిస్థితులు మారడంతో కేడర్‌లో 'పేనం మీద ఉన్నది పొయ్యిల పడిందన్న' రీతిగా మారిందన్న ఆవేదనలు పొంగులేటి అనుచరవర్గాల నుండి వెల్లడవుతుండడం హస్తంకు కలిసిరావడం కంటే నష్టం కలిగించేస్థితే ఎక్కువవుతుందన్న సంకేతాలనిచ్చేదిగా మారుతాయని రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తుండడం గమనార్హం. ప్రస్తుతం నియోజకవర్గాల స్థాయి,మండల, క్షేత్రస్థాయి లో నెలకొన్న అసంతృప్తి, స్థబ్దత,దూరమైన నాయకులను చేరదీయడంతో పాటు కాంగ్రెస్‌శ్రేణులు, పొంగులేటి అనుయాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. ఓవైపు అధికారపక్షం గ్రామాల్లో కేడర్‌కు నిత్యం అందుబాటులో ఉంటూ అన్నింటఆధికార బలాన్ని ప్రదర్శిస్తున్న క్రమంలో ఇందుకు ధీటుగా ప్రణాళికలను సిద్దంచేసి నాయకులు అందుబాటులో ఉంటూ దిశానిర్దేశనం చేయాల్సిన అవసరం ఉంది.

# ప్రజల భాగస్వామ్యంతోనే ఇంత అభివృద్ధి

స్థితిలో స్వరూపం లేకుండా అస్తవ్యస్తం ఉండేదని కానీ, నేడు ఖమ్మం నగరంకు ఒక త్రేకమైన గుర్తింపు లభించింది అన్నారు. నగరాభివృద్ధి కోసం కడుపు కట్టుకుని పని చేస్తున్నామని, అలా పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని, అప్పుడే ఖమ్మం నగరం మరింత అభివృద్ధి జరగాలంటే మళ్ళీ నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయకుమార్, ఎమ్మెసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్‌లు ధనల రాధ, మాదురి ప్రసాద్, పగడాల శ్రీవిద్య, బర్రి వెంకట్ కుమార్, రాపర్తి శరత్, బుడిగెం శ్రీను, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, బత్తుల మురళి, మున్సిపల్ డిఈ రంగారావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, దడాల రఘు, వడ్డేల్లి లెనిన్ చౌదరి, మదురి సైదారావు, ఆరెంపుల వీరభద్రం పాల్గొన్నారు.

# ఖమ్మం సీటీసీ ప్రిన్సిపల్‌గా సుభాష్ చంద్రబోస్

జిల్లా అదనపు డీసీపీ( లా అండ్ ఆర్డర్)గా జిల్లాలో 2021 ఏప్రిల్ 6న బాధ్యతలు చేపట్టిన సుభాష్ చంద్రబోస్ జిల్లాలో సమర్థవంతమైన పోలీసు అధికారిగా బాధ్యతలు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకున్నారు. త్వరలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సుభాష్ చంద్రబోస్‌ను పోలీసు ఉన్నతాధికారలు వారం రోజుల క్రితం జరిగిన అదనపు ఎస్పీ క్యాడర్ పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ సెంటర్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం బదిలీలు నిర్వహించే విషయంలో కొన్ని ఆప్షన్లు ఉండడం, స్థానికేతర జిల్లాలకు సంబంధించిన వారిని బదిలీ చేయాల్సి వస్తే ఎన్నికల ప్రధాన విదులకు సంబంధించిన బాధ్యతల్లో కాకుండా ఇతర లూప్ లైన్ బాధ్యతల్లో అధికారులను కొనసాగించవచ్చనే నిబంధనల నేపథ్యంలో సుభాష్ చంద్రబోస్‌ను ఖమ్మం జిల్లాకు తిరిగి బదిలీ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో సిటీ ట్రెయినింగ్ సెంటర్(పోలీసులకు శిక్షణ ఇచ్చే కేంద్రం)కు ప్రిన్సిపాల్‌గా బదిలీ చేశారు.

# నకిలీ ఎస్టీ సర్టిఫికేట్ పొంది ఉద్యోగం పొందిన మహిళపై చీటింగ్ కేసు నమోదు చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

తెలంగాణ టూరిజంలో మంగళవారం గడ్డం రాము అనే వ్యక్తి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ .. ప్రభుత్వ అధికారులను ఇద్దరు మహిళలు మోసం చేసి రెండు నకిలీ ఎస్టీ పొందారని, ఈ విషయాన్ని 11.01.2021లో వీరు సర్టిఫికేట్‌లు పొందిన భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో, 10.01.2022న భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. అధికారుల విచారణ అనంతరం నకిలీ సర్టిఫికేట్‌లు పొందిన ఎటపాక మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలో వెల్ఫేర్ అండ్ స్టడీ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్న పూనెం దుర్గ అలియాస్ గోరంటి దురగన, ఆమె అక్క పూనెం సువర్ణ అలియాస్ గోరంటి సువర్ణల ఎస్టీల కుల ధృవీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్ రద్దు చేసి జిల్లా గెజిట్‌లో పెట్టి ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయానికి, ఎస్పీ కొత్తగూడెం కార్యాలయానికి, కాకినాడ డీఈవోకు, జిల్లా కలెక్టర్‌కు, ఫిర్యాదు దారుడిని అయిన నాకు, నకిలీ కులధృవీకరణ పత్రాలు తీసుకున్న వారికి, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు, సీఐడీకు పంపించారని అన్నారు. ఈ నకిలీ కులధృవీకరణ పత్రాలు పొందిన అక్రమార్కులకు శిక్ష పడాలని, గోరంటి సువర్ణ అక్రమంగా పొందిన ఉద్యోగం వేరొక నికార్సైన ట్రైబ్ అమ్మాయికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏజెన్సీ వ్యాప్తంగా ఉన్న గిరిజన స్త్రీ, గిరిజనేతరుడికి పుట్టి అక్రమంగా ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు పొందిన వారందరిపై అలుపెరగని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ఏజెన్సీలోని ఎస్టీ నాయకులంతా గిరిజన హక్కుల కోసం పోరాడాలని కోరారు. ముఖ్యంగా నకిలీ కులధృవీకరణ పత్రం పొంది ఆంధ్రాలో ఉద్యోగం చేస్తున్న పూనెం దుర్గ అలియాస్ గోరంటి దుర్గపై అక్కడి అధికారులు ఉద్యోగం నుండి తొలగించి చీటింగ్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలు తల్లిదండ్రులైన గోరంటి రవి, కొమురం పున్నమ్మల కుమార్తెలైన సువర్ణ, దుర్గలు వదిలిపెట్టి వారి అమ్మ తరుపు పెద్దమ్మ, పెద్దనాన్న అయిన పూనెం ముత్తయ్య, బాయమ్మల కుమార్తెలుగా నకిలీ కులధృవీకరణ పత్రాలు పొందారని, ఈ నిజాన్ని ఫిర్యాదు చేయగా నా ఫిర్యాదు నిజమని వాటిని రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో చింతా నాగ ముత్యం, శివ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 200 వాహనాలపై వేటు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించి తిరుగుతున్న 200 వాహనాలను ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేసి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో గత నాలుగు రోజులుగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌తో లైసెన్సు, నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేసి జరిమానా విధిస్తున్నారని తెలిపారు. అనంతరం కౌన్సిలింగ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ తీసుకొని వచ్చిన వారికి వాహనాలను తిరిగి అప్పగిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు ముందు, వెనుక వైపు నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. నెంబర్ ప్లేట్ లేకున్నా, వాహానానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఇటీవల సైలెన్సర్స్ విక్రయించే షాపులు, సైలెన్సర్స్ బిగించే మెకానిక్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు వల్ల తోటి వాహనదారులు, స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ అశోక్, ఎస్ఐ రవి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి దారులను ఆదుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**-ప్రతినెల నియోజకవర్గంలో 300 మందికి పంపిణీ**

**-చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

వృత్తిదారులకు ఆర్థికంగా చేయూత నివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష అందిస్తున్నదని, ఇకపై నియోజకవర్గానికి 300 మందికి చొప్పున ప్రతి నెలా పంపిణీ చేయనున్నామని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో వీడీఓస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో బీసీ కుల వృత్తిదారులకు రూ.లక్ష సాయం పథకాన్ని మంత్రి పువ్వాడ, జిల్లా కలెక్టర్ వీపీ



గౌతమ్, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సిటీ లైబ్రరీ చైర్మన్ ఆశ్రీఫ్ ఆయా డివిజన్‌ల కార్పొరేటర్‌ల చేతులమీదుగా రూ.లక్ష చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంత అభివృద్ధి, పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఎప్పుడైనా చూసారా చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు విరివిగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నారని అన్నారు. కుల వృత్తులకు రుణాలు అందజేసి వారి పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయంను అర్హులకు అందిస్తున్నామని వివరించారు. నియోజకవర్గానికి 300 చొప్పున ప్రతి నెల ఇవ్వనున్నట్లు చెప్పారు. అర్హులైన మొత్తం 14808 మందిని అధికారులు గుర్తించారని వారందరికి పంపిణీ చేస్తామన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చే ఈ రుణాలు లబ్ధిదారులు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని కోరారు. ప్రతినెలా ఇదే సమయంలో ఈ రుణాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలకు, సొంత గృహాలు లేని వారి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం తీసుకొచ్చారని, ఈ పథకం కోసం జిల్లాలో ప్రతి తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మి కింద 3 వేల ఇండ్లను ప్రభుత్వంమంజూరు చేసిందని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళితబంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వాటిని సైతం అర్హులైన దళితులకు అతి త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు.

# నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016 వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్‌ని కలిసి వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు. బీజేపీ యువమోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన కలెక్టర్‌ని కలిసిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని అదేవిధంగా 2018 నుంచి ఇప్పటివరకు ఒక్కొక్కరికి రూ.1,68,896 వెంటనే నిరుద్యోగులకు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడ డ్రైవర్ తండ్రి వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కాన్వాయ్(బుల్లెట్ ప్రూఫ్) కార్ డ్రైవర్ ఇంటూరి రమేష్ తండ్రి ఇంటూరి వెంకటేశ్వర్లు(76) మృతి పట్ల మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. మమత ఆసుపత్రిలో ఉంచిన ఆయన భౌతికాయాన్ని మంత్రి సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# భూ తగాదాల నేపథ్యంలో... తండ్రిని కొట్టి చంపిన తనయుడు

కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:

భూ పంపిణీ తగాదాల నేపథ్యంలో కన్న తండ్రిని కొడుకు కొట్టి చంపిన సంఘటన కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు.... ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.....లకావత్ సక్రు(65)ను పెద్ద కుమారుడు లకావత్ నాగేశ్వరరావు గుద్ది, కొట్టి రోడ్డుపై పడవేశాడు. ఈ నేపథ్యంలో సక్రు రక్త వాంతులతో మృతి చెందాడు. తనకు ఉన్న ఎకరం భూమిని ఇరువురు కొడుకులకు సమానంగా



పంచుతానని తండ్రి స్పష్టం చేయగా అందుకు అంగీకరించిన పెద్ద కుమారుడు వాగ్వివాదాము, ఘర్షణకు పలుమార్లు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలోనే తండ్రిని బలంగా కొట్టడంతో రక్త వాంతులు కావడంతో మృతి చెందాడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య లాలి స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు.

## సక్రమంగా మందులు వాడుకోవాలి



గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:

ఫైలేరియా బాధితులు వైద్యుల సలహ, సూచనలు పాటిస్తు అందించిన మందులను సక్రమంగా సకాలంలో వాడుకోవాలని ముల్కనూరు సర్పంచ్ వట్టం జానకీరాణి, ముల్కనూరు ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవినాష్ అన్నారు. మంగళవారం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా బాధితులకు మెడికల్ కిట్టును సర్పంచ్ వట్టం జానకీరాణి, వైద్యులు అవినాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్బంగా వైద్యులు అవినాష్ మాట్లాడుతు అశ్రద్ధ చేయకుండా అందించిన మందులను సకాలంలో సక్రమంగా మందులను వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యసిబ్బంది రవూఫ్, సక్కుబాయి, శ్రీహరి, ఇస్మాయిల్‌బేగ్, తదితరులున్నారు.

## మున్నూరు కాపు నియోజకవర్గ కన్వీనర్‌గా వీరాస్వామి

పరకాల, ఆగస్టు 8, ప్రభాతవార్త

మున్నూరు కాపు సంఘం పరకాలనియోజకవర్గ కన్వీనర్‌గా పిట్ట వీరాస్వామిని నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త దశరథం తెలిపారు. ఈ మేరకు వీరాస్వామిని ఏకగ్రీవంగా నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ మున్నూరు కాపుల హక్కుల కోసం నిస్వార్ధంగా మున్నూరు కాపు సోదరులందరికీ మున్నూరుకాపు హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మైనర్లు వాహనాలు నడపకూడదు

### - నల్లగొండ ట్రాఫిక్ సీఐ డేనియ్‌కుమార్

నల్లగొండటౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త

మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని నల్లగొండ ట్రాఫిక్ సిఐ డేనియల్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్, సెల్‌ఫోన్ వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. తెలిసి తెలియని వయస్సులో పిల్లలు వాహనాలు నడుపుతు ప్రమాదాలకు గురి అవుతారు కాబట్టి మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్య క్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు తుడి సుధాకర్, సత్యనారాయణ, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, త్రిమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## డిసిఈబి పరీక్ష ఫీజులను తగ్గించాలి

నల్లగొండటౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త

డిసిఈబి పరీక్షల ఫీజులను తగి ్గంచాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చొరవతో డిసిఈబి పరీక్ష ఫీజులో తేడాలను జిల్లా కలెక్టర్ ఆర్.ఎ.కర్ణన్ దృష్టికి తీసుకెళ్లి వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా మహోత్సవాన్ని దిగ్విజయం చేసిన250 మంది విద్యార్థులకు, 150 మంది ప్రధానోపాద్యాయులకు ప్రతిభ, గౌరవ పురస్కారాలతో సత్కరించి విద్యమహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డికి కృతాజ్ఞతాభివందనాలు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు మోహన్ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల

సత్తుపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:



వేంసూరు మండల సీనియర్ జర్నలిస్టు మల్లెల మోహన్ ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. వేంసూరులోని మోహన్ స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. మోహన్ గతంలో వార్త దినపత్రికతో పాటు పలు పత్రికలలో నిస్వార్ధంగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని, నిత్యం వార్తల సేకరణలోనే మోహన్ నిమఘ్నమై పని చేశారని, ఆయన మృతి పత్రికా రంగానికి తీరని లోటని ఈ సందర్భంగా తుమ్మల అన్నారు. ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజి మంత్రి తుమ్మల వెంట వేంసూరు సర్పంచ్ ఫైజుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెల్ది జగన్మోహన్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు తదితరులున్నారు. అనంతరం వేంసూరు సర్పంచ్ ఫైజుద్దీన్ కుమారుడు పాషా ఇటీవల సింగరేణిలో జరిగిన బస్ ప్రమాదంలో గాయపడిన ఆయనను ఈ సందర్బంగా మాజీమంత్రి తుమ్మల పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును తండ్రి ఫైజుద్దీన్‌ను అడిగి తెలుసుకున్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

మరిపెడ, ఆగస్టు08, ప్రభాతవార్త

మరిపెడ పట్టణ శివారులోని వై జంక్షన్ వద్ద మంగళవారం తెల్లవారుజామున ఎపి39టివై0783నెంబరు గల ప్రైవేట్ అంబులెన్స్ కల్వర్టును ఢీకొట్టిన ప్రమాధంలో బావ మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మరిపెడ ఎస్సై ఎన్.జీవన్, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఇర్సులాపురం గ్రామానికి చెందిన గజ్జి సంపత్ హైద్రాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతిచెందగా ఓ ప్రైవేట్ అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మరిపెడ పట్టణ శివారుకు రాగానే అంబులెన్స్ అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముందు సీట్లో కూర్చున్న బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన ముద్దసాని సారయ్యయాదవ్(38) అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి బార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు. అంబులెన్స్ డ్రైవర్ శివ, గజ్జి అప్పయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మరిపెడ ఎస్సై జీవన్ ప్రమాధస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మరో అంబులోన్స్‌లో ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రమాధంపై విచారణ చేపట్టారు.

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ, ఆగస్టు08, ప్రభాతవార్త

గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణం చేయదలచిన వారు ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం నందు సమర్పించాలని మున్సిపల్ కమీషనర్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశానుసారం గృహలక్ష్మి పథకం కొరకు ధరఖాస్తు చేసుకునే వారు మొదటగా మహిళలు /వితంతులవులు వారి పేరున ఉన్న స్థలానికి సంబందించి రిజిస్ట్రేషన్ కాగితం జీరాక్స్, కుల దృవీకరణ పత్రం, ఆధాయ దృవీకరణ పత్రం, ఆహారభద్రతకార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో మున్సిపల్ కార్యాలయంలో గాని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గాని ఏర్పాటు చేసిన ప్రత్యేక గృహలక్ష్మి కౌంటర్ యందు ఈ నెల 10వ తేదీ సాయంత్రం లోగా ధరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ధరఖాస్తు చేయని వారికి గృహలక్ష్మి పథకం వర్తిందన్నారు.

# నేరాలు-దారుణాలు

## మల్లిబాబు యాదవ్‌ను పరామర్శించిన నాయకులు

కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

ఖమ్మం జైలుకు రిమాండ్‌పై వెళ్ళిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌ను సోమవారం యాదవ్ సంఘం నాయకులు జైలుకు వెళ్ళి పరామర్శించారు. మల్లిబాబు యాదవ్‌పై అక్రమంగా కేసులు నమోదు చేయటం అమానుషమన్నారు. పండితాపురంలో జరిగిన సంఘటనకు మల్లిబాబుయాదవ్‌కు సంబంధం లేన్నప్పటికి ఉద్దేశ్యపూర్వకంగానే అధికార పార్టీ ఈ చర్యకు పాల్పడటం జరిగిందన్నారు. అక్రమంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయ కలు అల్లిక వెంకటేశ్వర్లుయాదవ్, జాలే శ్రీనుయాదవ్, జక్కుల ప్రకాష్ యాదవ్, మల్లెబోయిన లక్ష్మణ్‌యాదవ్, బండారు మల్లయ్య యాదవ్, కంబాల ముసలయ్య యాదవ్, మేకల మహేష్ యాదవ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కమ్లి మృతి పట్ల మానవతారాయ్ సంతాపం



కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని డాక్టర్ సోమలింగారెడ్డి బజార్‌కు చెందిన షేక్ కమ్లి మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ కమ్లి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియూసి రావి నాగేశ్వరరావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దామాల రాజు, ఎస్టీ విభాగం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ కృష్ణ, జాని పాషా తదితరులు పాల్గొన్నారు.

## కట్టా మృతి పట్ల మట్టా సంతాపం



కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కట్టా లక్ష్మీ నరసింహ మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నరసింహ భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కెవిఆర్, ఏనుగు సత్యంబాబు, తూము నరసింహారావు, దారా రంగా, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా శివకుమార్ నాయక్, బత్తుల రాము, ఇబ్రహీం, కుక్కా రానా, తురాబలి, ఉస్మాన్, మైనార్టీ నాయకులు తదితరులున్నారు.

## బీఆర్ఎస్ నేత రాంబాబు మృతి

సత్తుపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ అనుబంధ బీసీ సెల్ అధ్యక్షుడు , గంగారం జిల్లా పరిషత్ హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ గాయం రాంబాబు గుండెపోటుతో మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. రాంబాబుకు గుండె పోటు రావడంతో కుటుంబీకులు ఖమ్మం వైద్య శాలకు తరలించగా, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలిస్తున్న నేపథ్యంలో మార్గం మధ్యలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రాంబాబు పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేశారని, ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. రాంబాబు ఆకస్మిక మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.




# గృహలక్ష్మి ధరఖాస్తుల తేదీ పొడిగించాలి

**-సీపీయం కో.కన్వీనర్ కారం పుల్లయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు ధరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 10వ తారీఖు వరకు అవకాశం ఇచ్చిందని, ఈ రెండు రోజులు లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకోవడానికి సమయం తక్కువ ఉన్నందున దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడులో ఉన్న యలమంచి సీతారామయ్య భవన్‌లో సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన మంగళవారం ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కారం పుల్లయ్య మాట్లాడుతూ .. అనేకమంది పేదలు సొంత పక్కా గృహాలు లేక జీవిస్తున్నారని వారందరికి ధరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వం ప్రకటించిన గడువు రెండు మాత్రమే ఉండడం వల్ల ధరఖాస్తుతో జత చేసే ఆదాయం, కులం సర్టిఫికేట్లు, పొందాలంటే సమయం పడుతుందని, వాటిని దృష్టిలో ఉంచుకుని గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసే గడువును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కొండపల్లి శ్రీధర్, బత్తుల వెంకటేశ్వర్లు, కొమరం చంటి, మడకం మహేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.




## స్వాతి ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**-మృతిచెందిన పసిపాప కుటుంబానికి న్యాయం చేయాలి**

**-ఆదివాసీ సంక్షేమ పరిషత్, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాత వార్త ::



మండల పరిధిలోని పెద్ద కమలాపురం గ్రామానికి చెందిన మర్మం సుజాత, చంద్రయ్యల పసిపాప (రెండు నెలల) మృతికి కారణమైన స్వాతి ఆసుపత్రి యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ కార్యదర్శి సాయన్న డిమాండ్ చేశారు. మంగళవారం చిన్ననల్లబెల్లి గ్రామంలో ఒక సమావేశంలో వారు మాట్లాడుతూ .. ఈ నెల 5వ తారీఖున రెండు నెలల పసిపాపకు ఆరోగ్య సమస్య ఉండడంతో భద్రాచలంలోని స్వాతి ఆసుపత్రిలో చేర్పించారని, రెండు రోజుల పాటు చికిత్సలు చేసిన అనంతరం పాప ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని ఖమ్మం తీసుకు వెళ్ళండని ఆసుపత్రి వర్గాలు చెప్పారని, చేసేదేమీ లేక పసిపాప తల్లిదండ్రులు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికు తీసుకువెళ్ళగా పాప మృతిచెందినట్లు అక్కడ వైద్యులు తెలిపారని, ఆ పాపకు ఆక్సిజన్ పెట్టి నటించి తప్పుదోవ పట్టించిన డాక్టర్‌పై చర్యలు చేపట్టాలని, ఈ విషయమై భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్పందించి ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని, మృతిచెందిన పసిపాప కుటుంబసభ్యులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులకు నివాస స్థలాలు కేటాయించాలి -పీఆర్‌టీయూ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నివాస స్థలాల కోసం నామమాత్రపు రుసుముతో ఇండ్ల స్థలాలు కేటాయించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారంపూడి దశంబాబు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ సంఘ ఉపాధ్యాయులు మంగళవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఏజెన్సీ నిబంధనలకు భంగం కలుగకుండా ఉపాధ్యాయులకు నివాస స్థలాలు కేటాయించాలని న్యాయస్థానంలో, ఎన్నికల కమీషన్‌తో ఉత్పన్నమైతే పరిస్థితులు సమన్వయం చేసుకుని అవసరమైతే హడ్‌హాక్ పద్ధతిలో పదోన్నతులు, బదిలీలు షెడ్యూల్ ప్రకటించాలని, 2003లో నియామకం అయిన వారికి ఓపీఎస్ ఉత్తర్వులు ఇస్తూ సీపీఎస్‌ను రద్దు చేయాలని, ప్రతి నెల 1వ తేదీన జీతాలు జమ చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ దుమ్ముగూడెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.వరప్రసాద్, పీ.హేస్టింగ్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తపాలా శాఖ ద్వారా జాతీయ జెండాలు విక్రయాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్టాఫీసులలో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ బీ.రవికుమార్ భద్రాచలం పోస్టల్ ఏఎస్పీ పీ.సుచేందర్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ బీ.రవికుమార్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని ప్రతి పోస్టల్‌లలో జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు వారు తెలిపారు. రూ.25లు చెల్లించి జెండాను పొందవచ్చునని, ఆగష్టు 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకుని ఇంటి వద్దకే జెండాలు తెప్పించుకోవచ్చునని ఆయన అన్నారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న జెండాలను పోస్ట్‌మెన్ ద్వారా ఇంటికి తీసుకువచ్చి అందిస్తామని వారు తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు ఎస్‌పీఎం ఎం.జానకీరాముడు, పోస్టుమెన్ కిరణ్‌కుమార్, సీ.హెచ్.విద్యాసాగర్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని అర్హులైన పేదలు గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవో నెం.25 ప్రకారం గ్రామంలో మహిళల పేరుతో సొంత ఇంటి స్థలం, మహిళ పేరుతో స్థల ధృవీకరణ పత్రంతో పాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డ్, నివాస ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు, ఖాతా జిరాక్స్ కాపీలతో ధరఖాస్తుకు జత చేసి ఈ నెల 10వ తారీఖు సాయంత్రం వరకు కార్యాలయాలు పనిచేసే సమయంలో అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఆ ఇంట్లో మహిళ ఎవ్వరూ లేకపోతే పురుషులు ధరఖాస్తు చేసుకోవచ్చునని, ధరఖాస్తు ఆఫ్‌లైన్‌లోనే తీసుకుంటామని పూర్తి చేసిన ధరఖాస్తులు, మండల పరిషత్ కార్యాలయంలో కానీ, సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శికి గాని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి -టీఏజీఎస్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆగష్టు 9వ తేదీ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలోని ఆదివాసీలందరూ ఘనంగా నిర్వహించుకోవాలని సీపీయం పార్టీ అనుబంధం టీఏజీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని డీ.కొత్తగూడెం, నందులచిలక, ధర్మవరం, నడికుడి తదితర గ్రామాలలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండాలు, ఆవిష్కరణలు, ఆ సంఘం జనరల్ బాడీ సమావేశాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య మాట్లాడుతూ .. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి నేటికి ఆదివాసీలు ఆమడ దూరంలో ఉన్నారని ఆయన అన్నారు. కేంద్రంలో బిజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు, ఆదివాసీల అభివృద్ధిని పక్కన పెట్టాయని ఆయన విమర్శించారు సోయం బాలకృష్ణ, కృష్ణమూర్తి, వర్సా సీతమ్మ, కుర్సం రామిశెట్టి, గుర్రం దుర్గారావు, కారం బజారు, పాల్గొన్నారు.

## సెయింట్‌ఫాల్స్ పాఠశాలలో ఘనంగా ఎల్లోడే వేడుకలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



స్థానిక ఎస్ఆర్ఎన్ కాలనీలోని సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణంలో సెయింట్ పాల్స్ రేయాన్ కిడ్స్ వరల్డ్ వారు ఎల్లో డే కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి తల్లిదండ్రుల సమక్షంలో ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అబ్రహం, పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయురాలు రెవ. డాక్టర్ కే.రాధా మంజరి ఎల్లో డే పురస్కరించుకుని ఎల్లో కలర్ ప్రాధాన్యత, ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ కలర్ విద్యార్థుల జీవితానికి సంబంధించి తెలివిని, పాజిటివ్‌టీని, మోటివేట్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేస్తూ విద్యార్థులను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## గిరిజనులకు ప్రభుత్వం ప్రకటించిన ఏ4 మద్యం షాపులు కేటాయించాలి

**-పెసా గ్రామసభ తీర్మాణం**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఏ4 మద్యం దుకాణాల షాపుల టెండర్ కొరకు ఆగష్టు 4 నుంచి నోటిఫికేషన్ జారీ చేసిన సందర్భంగా భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో సమ్మక్క సారక్క ఫంక్షన్ ఆవరణలో ఆదివాసీల పెసా గ్రామసభ నిర్వహించడం జరిగింది. సోమవారం జరిగిన ఆదివాసుల గ్రామసభకు ముర్ల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏ4 మద్యం షాపుల టెండర్లపై ఏకపక్షంగా ఆగష్టు రెండో తేదీన జరిగిన తీర్మాణాలు వ్యతిరేకించాలని, అలాగే భద్రాచలం పరిధిలో స్థానిక ఏజెన్సీ గిరిజనులకు మద్యం షాపులు కేటాయించాలని, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రిజిస్టర్ అయిన గిరిజన సొసైటీలకు అవకాశం కల్పించాలని చేతులు ఎత్తడం ద్వారా ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మద్యం టెండర్లకు సంబంధించిన తీర్మానంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలతకు లబ్ధిదారులు ఎంపిక తీర్మానాలు చేశారు. పేసా గ్రామసభ జయప్రదం కోరుతూ సహకరించిన ప్రతి విలేకరులకు, ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావవేశంలో పేసా కార్యదర్శి గుండు శరత్, భద్రాచలం ఆదివాసీ సమితి అధ్యక్ష కార్యదర్శులు పూణెం కృష్ణ, రవి వర్మ, గౌరవ సలహాదారులు పూణెం వీరభద్రం, మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, ఆదివాసీ కొండరెడ్ల సంఘం నాయకులు ముర్ల రమేష్, ఆదివాసీ నాయకపోడు సేవా సంగం నాయకులు జగ్గ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు జడ్పీచైర్మన్ 'లింగాల' భూమిపూజ



మధిర,ఆగస్టు8(ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మధిర మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు గాను మంజూరు చేసిన రూ.30కోట్లలో భాగంగా సుమారు రూ.30లక్షల అంచనాతో చేపడుతున్న పనులకు మంగళవారం భూమిపూజలు చేసారు. పట్టణంలోని 8,16వార్డుల్లో సిసిరోడ్లు, సైడ్‌కాలువల నిర్మాణాలకు గాను మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలత ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ పాల్గొన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ప్రత్యేకదృష్టి సారించడం జరిగిందని కమల్‌రాజ్ పేర్కొన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలతో శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతున్న క్రమంలో పట్టణాన్ని మరింత సుందరీకరణ,మౌళిక సమస్యల పరిష్కారానికి సిఎం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు కేటాయించిన రీతిలో మధిరను కూడా పరిగణలోకి తీసుకోవడం పారదర్శకపాలనకు నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్ రమాదేవి,ఎఇ నరేష్‌రెడ్డి, వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి, కౌన్సిలర్లు వీరమాచినేని నాగసులోచన, మునుగోటి వెంకటేశ్వర్లు, ఇక్బాల్, నాయకులు మొండితోకజయాకర్,అరిగెశ్రీను,చిత్తారునాగేశ్వర రావులతో పాటు పలువురు ఉన్నారు.

## లక్ష్యసాధనకు పేదరికం అడ్డు కాదు-ఎస్ఐ పోస్టుకు మండల వాసి ఎంపిక

ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 8

కష్టపడితే సాధించలేనిది అంటూ ఏదీ లేదని,లక్ష్యసాధనకు పేదరికం అడ్డుకాదని ఓ యువకుడు నిరూపించాడు. మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన తాపీమేస్త్రీ పంజి జగన్‌మోహన్, లేయమ్మ దంపతుల కుమారుడు పంజి శ్యామ్ ప్రసాద్ ఎస్ఐగా ఎపికయ్యాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 241 మార్కులు సాధించి ఎస్‌సి కేటగిరిలో పోస్టుకు ఎంపికయ్యాడు. నిత్యం ఆన్‌లైన్‌తో తరగతులతో పాటు గ్రంథాలయానికి వెళ్లి చదువుకుంటూ విజయం సాధించాడు. కష్టంతో కాదు, ఇష్టంతో చదివితే ఏ ఉద్యోగమైనా సాధించవచ్చునని నిరూపించాడు. శ్యామ్ ప్రసాద్ ప్రాథమిక విద్య జానకిపురంలో పూర్తి చేసి డిప్లొమా గూడూరులో, బీటెక్ జెన్‌టీయూ హైదరాబాద్‌లో సిరామిక్‌లో పూర్తి చేసినట్లు తెలిపాడు. చిన్నప్పటి నుంచి తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధించినట్లు శ్యామ్ ప్రసాద్ తెలిపాడు. అతని విజయం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు అభినందించారు.



## ఘనంగా ఆదివాసి గిరిజన దినోత్సవం



మహబూబాబాద్, ప్రభాతవార్త

ఏఐసిసి ఆదేశాల మేరకు, తెలంగాణ ఆదివాసి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో మంగళవారం ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో నుండి మథర్‌థెరిస్సా విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఆదివాసి చైర్మన్ బోడ రవినాయక్ మాట్లాడుతూ.. ఆదివాసిలపై హత్యలు, అత్యాచారాలు, హింసాకాండ రోజురోజుకి పెరిగిపోతుందన్నారు. ఇటీవల మణిపూర్ రాష్ట్రంలో గిరిజన ఆదివాసి తెగలపై అక్కడి బిజెపి పార్టీ కులాల మధ్య చిచ్చుపెట్టి మారణఖాండను సృష్టించిందని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆ రాష్ట్రంలో మహిళలను నడిరోడ్డుపై నగ్నంగా ఊరేగించి వారిపై పైశాచికంగా వ్యవహరించినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలోనే బిజెపి పార్టీ వైఖరి ఎంటో అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌పార్టీ ఆదివాసి గిరిజనులపై అనేక అక్రమ కేసులు బనాయించి అణగద్రొక్కాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. తూతూ మంత్రంగా పోడుభూములకు పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులే తగిన బుద్దిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టిసెల్ కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పీటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, చుక్కల ఉదయ్‌చందర్, ముల్లంగిప్రతాప్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, భూక్య విజయ, గుగులోతు నరేష్, శంకర్‌నాయక్, నారాయణనాయక్, ఐలయ్య, అశోక్, బాలాజీ, రవినాయక్, లింగన్నయాదవ్ పాల్గొన్నారు.

## కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు08, ప్రభాతవార్త

పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి కోరారు. మంగళవారం సంబంధిత వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారి ఎస్.వెంకటరమణకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో గూడ్స్ డ్రైవర్ల పొట్ట కొట్టే పోర్టర్‌యాప్, రాపిడో బైక్ యాప్‌ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నుముకగా నిలిచే రవాణారంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల రోజురోజుకు ఇబ్బందుల్లోకి నెట్టివేయబడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20లక్షల మంది కార్మికులు రవాణ రంగంలో పనిచేస్తున్నారని, వీరు స్వయం ఉపాధిపై ఆధారపడుతున్నారన్నారు. వెంటనే వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేసి రూ.10లక్షల ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలని, డబుల్‌బెడ్‌రూం ఇల్లు కేటాయించాలని, కనీస వేతనం జీవో ఎంఎస్ నంబర్ 25ను గెజిట్‌గా మార్చి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి శ్యామ్, తోట శ్రీనివాస్, కొండ విక్రమ్, ఆజాద్, రమేష్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## యాదవహక్కుల పోరాటసమితి రాష్ట్రప్రచారకార్యదర్శిగా రాజు



గార్ల, ఆగస్టు8 (ప్రభాతవార్త)

యాదవహక్కుల పోరాట సమితి రాష్ట్రప్రచార కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన సూత్రపు రాజుయాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాజు ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రరాజధాని హైదరాబాద్‌లో జరిగిన యాదవ గర్జన సభలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయఅధ్యక్షులు మేక రాములు యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు వంశీయాదవ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు, సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.




## కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా అడుగులు - ఎల్‌డిఎం ఇంఛార్జ్ సూరంపల్లి



మధిర,ఆగస్టు8(ప్రభాతవార్త)

రానున్న ఎన్నికల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని ఖమ్మంపార్లమెంట్ లీడర్ డెవలప్‌మెంట్ ఇంఛార్జ్ సూరంపల్లిరామారావు పేర్కొన్నారు. మంగళ వారం ఆయన మధిరకు వచ్చిన సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీ పాలనపై ఉన్న నమ్మకం రానున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు దోహదపడేదిగా ఉన్నదన్నారు.ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు సమన్వయంతో రానున్న మూడు నెలలు శ్రమించి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కర్లపూడిఅప్పారావు, యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దోర్నాలరవి, ఆవుల గురుబ్రహ్మం,జిల్లేపల్లిప్రసాద్,రావుట్లపుల్లాచారి తదితరులున్నారు.

## మిర్చికొనుగోళ్ళలో దళారీల జోక్యాన్ని నిలువరించాలి



మధిరటౌన్,ఆగస్టు8(ప్రభాతవార్త)

మధిర వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో రైతుల నుండి మిర్చి కొనుగోళ్ళ విషయంలో దళారీల జోక్యాన్ని నిలువరించేలా చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్‌చేసారు. మంగళవారం మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన ఖమ్మంపార్లమెంటరీ వైస్‌ప్రెసిడెంట్ మల్లాదిహనుమంతరావు,రాష్ట్ర నాయకుడు చేకూరిశేఖర్ బాబు, మండల,పట్టణ బాధ్యులు మార్నీడిపుల్లారావు, చెరుకూరికృష్ణారావు మిర్చిని యార్డ్‌లో కాకుండా ఇతర ప్రాంతాల్లో కాటాలు వేయడంను తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రప్రభుత్వం రైతులకు మద్దతుధరను కల్పించి కొనుగోలు చేస్తామని చెపుతున్న దానికి భిన్నంగా దళారీలకు అవకాశం కల్పించడం పై తీవ్రంగా స్పందించారు. అధికారులు,పాలకవర్గం సరైన రీతిలో స్పందించి కొనుగోళ్ళు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేసారు. సీనియర్ నాయకులు వంగాలరామకోటి,వేమూరిసునీల్ తదితరులున్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

కురవి, ఆగస్టు08, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సుమారుగా 5500కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని దీంతో అనేకమంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని చెప్పి నేటికి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. జిల్లాలో శిథిలావస్థకి చేరుకున్న పాఠశాల, కళాశాల భవనాలను వెంటనే నూతనంగా నిర్మించాలన్నారు.




## ఓపెన్ స్కూల్ సద్వినియోగం చేసుకోవాలి

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా కో-ఆర్డినేటర్ మద్దినేని పాపారావు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :*
రెగ్యూలర్‌గా పాఠశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేనివారు అందరూ ఓపెన్ స్కూల్ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా కో-ఆర్డినేటర్ మద్దినేని పాపారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు జడ్పీ కో-ఎడ్యూకేషన్ హై స్కూల్ నందు నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. ఈ ఓపెన్ స్కూల్ విధానం ద్వారా అడ్మిషన్ పొంది టెన్త్, ఇంటర్ చదువుకునేందుకు మంచి అవకాశం అన్నారు. 10వ, ఇంటర్మీడియట్ నందు కేవలం 5 సబ్జెక్టులతో పరీక్షలు రాసి పాసు కావచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎక్కువ మంది ఉపయోగించుకుని చదువుకునే విధంగా ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాలతోపాటు మీరు పని చేసే పాఠశాల పరిధిలో ప్రచారం నిర్వహించి ప్రోత్స హించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంఈవో వీరస్వామి, కో ఆర్డినేటర్లు మల్లేశ్వర్‌రావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు కోరుతూ ఛలో హైదరాబాద్

*పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



సీపీఎస్ రద్దు కోరుతూ ఈ నెల 12వ తేదీన ఉద్యోగ ఉపాధ్యాయులు ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని టీఎస్‌పీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఎస్‌ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ఏకైక డిమాండ్‌తో ఈ కార్యక్రమం కొనసాగుతుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత నెల 16 నుంచి 31వ తేదీ వరకు 33 జిల్లాల్లో జరిగిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ఫలితంగా మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ సీఎం సీపీఎస్ రద్దుపై సానుకూల ప్రకటన చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సురేష్, రామకృష్ణ, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

*కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



77వ స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల కోసం ప్రొఫెసర్ జయశంకర్‌గ్రౌండ్ రుద్రంపూర్ పరిశీలించిన ఎస్‌వోటు జీఎం ఏరియా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పంద్రాగస్టు కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. జరుగుతున్న పనులను ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి పరిశీలించి సివిల్ అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఆయన వెంట డీవైఎస్‌ఈ సివిల్ అచ్యుత రామయ్య, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీనియర్ పీవోలు మురళి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే వనమాకు ఘన స్వాగతం పలుకుదాం

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్**

**కొత్వాల శ్రీనివాసరావు**

*పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
సుప్రీంకోర్టు ఉత్తర్వులు అనంతరం కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి కొత్తగూడానికి రానున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలకాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాత పాల్వంచలోని వనమా స్వగృహంలో పాల్వంచ పట్టణ, మండల ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



పాల్వంచ నుంచి సుమారు 1500 బైక్‌లతో బీఆర్ఎస్ కార్యకర్తలు, సుజాతనగర్ చేరుకుంటారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన సుమారు 5 వేల బైక్‌లతో సుజాతనగర్ నుంచి కొత్తగూడెం మార్కెట్ యార్డుకు భారీ బైక్‌లతో ర్యాలీ నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మల్లెల శ్రీరాంమూర్తి, బత్తుల మధుచంద్, మహిపతి రామలింగం, బేతంశెట్టి విజయ్, ముత్యాల ప్రవీణ్, , బండి చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే వనమా

*కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, తన చిన్న కుమారుడు వనమా రామకృష్ణతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. పట్టణంలోని ముర్రేడువాగు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సీఎం నిధులు మంజూరు చేశారని అన్నారు.



## అటవీశాఖ ఆఫీస్‌బేరర్ల సమావేశం

*కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ కాంప్లెక్స్‌లో జిల్లాలోని అన్ని డివిజన్ల అసోసియేషన్ ఆఫీసర్ బేర్లల సమావేశం నిర్వహించారు. ఖమనమం డివిజన్ కారేపల్లి రేంజ్‌లోని తాళ్లగూడెం సెక్షన్ అధికారి, అటవీ అధికారులపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చి విధులకు ఆటంకం కలిగించిన చీమలపాడు సర్పంచ్ కిషోర్‌పై పీడీ యాక్టు నమోదు చేసి, అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నిషేదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్య నాయక్, రామకృష్ణ, గోవిందు, నరేష్, రాంసింగ్, కిషన్‌లు పాల్గొన్నారు.

# అధిక వసూలు చేస్తున్న మీసేవా నిర్వాహకులు

**- సార్ అంటేనే సర్టిఫికెట్...**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

*చంద్రుగొండ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
చంద్రుగొండలో నిర్వహిస్తున్న మీ సేవ కేంద్రాలకు కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారి వద్ద నుంచి మీ సేవా నిర్వాహకులు అధిక వసూలు చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే విధంగా వివిధ పనుల కోసం మీ సేవా కేంద్రాలకు వచ్చి సంబంధిత సర్టిఫికెట్ల కోసం నిర్వాహకులతో ధరఖాస్తు దారులు వారితో సమాచారం తెలుసుకునేందుకు ప్రయత్నించినా మీకు పలుమార్లు చెప్పేందుకు ఇక్కడ మీకు జీతగాళ్లు ఎవరు లేరు అంటూ నిర్వాహకులు దురుసుగా హేళనగా మాట్లాడుతున్నారు. అంటూ ప్రజలు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఈ మధ్యలో జరిగిన సర్వసభ్య సమావేశం సాక్షిగా సంబంధిత అధికారులకు ఇతగాడిపై చంద్రుగొండలో నిర్వహిసునతన్న మీ సేవా కేంద్రాల్లో నిర్వాహకులు ప్రజల నుంచి అధిక వసూలు చేస్తున్నారంటూ సభా వేదికగా ప్రస్తావిస్తూ డీటీకి ఏకంగా బస్టాండ్ ఏరియాలో నిర్వహిస్తున్న మీ సేవా కేంద్రం నిర్వాహకులు, మరొక అడుగు ముందుకేసి మీకు ఆదాయం మీసేవా కేంద్రాల్లో దొరికే సేవలు చేయాలంటే మా వదనదనే జిరాక్సు తీసుకోవాల్సిందిగా



హుకుం జారీ చేసే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. అదేకాక అతగాడిని పిలవాలంటూ ధరఖాస్తు దారులను ఒత్తిడి చేసి పిలిపించుకుంటున్నట్లు మీడియా దృష్టికి వచ్చినట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో పత్రిక విలేఖరులు అధికారులకు తెలిపిన అతగాడు ఎక్కడ మెసేజ్ చేశాడు తెలియదు కానీ అతగాడిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకునే దాఖలాలు లేవు. అతగాడుమొత్తం అంతా నా ఇష్టం నేను చెఇప్పునట్లు విని నన్ను సార్ అన్న వారికే సర్టిఫికెట్ ఇస్తానని అన్నట్లుగా అధిక వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం గృహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా అధికారుల ఆదేశాలు జారీ చేయడం, అందులోనే కుల , ఆదాయ పత్రాలు తప్పనిసరిగా కావడంతో అది రేపటితో గృహలక్ష్మీ ధరఖాస్తు పూర్తి కావడంతో ఒక్కసారిగా మంగళవారం మీ సేవలో వద్ద మండల ప్రజలు కుల ఆదాయ సర్టిఫికెట్ల ఆన్‌లైన్ చేసుకునేందుకు మీ సేవలు వదనద ఎగబడానదరు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు 100 నుంచి 300 వరకు వసూలు చేస్తున్నారు. అంటూ మీ సేవా నిర్వాహకులే తెలపడం ఆశ్చర్యానికి గురి చేసింది. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే కోవలో మీ సేవా నిర్వాహకులు ఆ జిరాక్సు, ఈ జిరాక్సు అప్లికేషనలన పేరుతో ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకుల నిలువుదోపిడీని అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**- గృహలక్ష్మీ ధరఖాస్తుపై ఎంపీడీవో వివరణ కోరగా...:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీలోపు గృహలక్ష్మీ పథకం కోసం ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ధరఖాస్తు పొందిన వారు పలు రకాల వివిధ గుర్తింపు కార్డులతో పాటు కుల, ఆదాయ పత్రాలు జత చేసి ఎంపీడీవో కార్యాలయం లేక వారి పంచాయతీలు కార్యదర్శులకు అందజేయాలని తెలియజేశారు. రెండు రోజులే సమయం ఉన్నందున కుల, ఆదాయ సర్టిఫికెట్లను తర్వాత అందజేసినా సరిపోతుందంటూ తెలిపారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: డీఎస్పీ

పాల్వంచ క్రైం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:



విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ హెచ్చరించారు. మంగళవారం పాల్వంచ టౌన్ పీఎస్ పరిధిలోని రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. నేషనల్ హైవేపై డివైడర్లను అనధికారికంగా కట్ చేసి ఏర్పాటు చేసుకున్న మార్గాలు, ఆ కారణంతో జరిగిన ప్రమాదాలు, మృతి చెందిన వ్యక్తుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఎన్‌హెచ్ ఈఈతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట సీఐ వినయ్, సిబ్బంది ఉన్నారు.

## దివ్యాంగ పిల్లలకు ప్రతీ మంగళవారం ఫిజియోథెరపీ సేవలు

**- జిల్లా సమ్మిళిత విద్యా కో ఆర్డినేటర్ సైదులు**

సుజాతనగర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:



మండలంలోని దివ్యాంగ పిల్లలకు ప్రతీ మంగళవారం ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్న జిల్లా సమ్మిళిత విద్య కో ఆర్డినేటర్ సైదులు అన్నారు. సుజాతనగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపును ఆయన పరిశీలించారు. జిల్లాలో 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న దివ్యాంగ పిల్లలు 1807 మంది ఉన్నారని, వారిలో 1216 మంది పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని, భవిత కేంద్రాల్లో సమ్మిళిత విద్య రీసోర్స్ పర్సన్ల ద్వారా 212 మంది పిల్లలకు ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు జ్యోతి, హెచ్ఎం నేతాజీ, రీసోర్స్ పర్సన్లు శ్రావణ్‌కుమార్, దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీలో భాగంగా మండలంలోని దంతెలబోర, ఎస్సీ కాలనీ, గంగదేవి దుప్ప, నాగారం ఎస్సీ కాలనీ, నారాయణరావు పేట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్దల రమేష్, కొండం వెంకన్న గౌడ్, నూకల రంగారావు, చారి, బత్తుల వెంకటేశ్వరరావు, మెంటం రాము, కిషన్ నాయక్‌లు పాల్గొన్నారు.



## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలుపరిష్కరించాలని పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు నిరసన తెలిపారు. టీచర్లు పాల్గొని వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ఐఆర్ ప్రభుత్వం ప్రకటించాలని, అదే విధంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం మినిమం స్కేల్ ఇవ్వాలని, సీపీఎస్‌ను రద్దు చేసి వెంటనే ఉద్యోగులందరికీ ఓపీఎస్ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంగమేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు డీవీ, కిరణ్‌కుమార్, పూర్ణచందర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి దుర్గారాణి, సుజాత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.




## గృహలక్ష్మీ దరఖాస్తుల గడువును పొడిగించాలి: వై.శ్రీనివాస్‌రెడ్డి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:



పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు కేవలం మూడు రోజుల వ్యవధి విధించడం సరికాదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం జరిగిన పట్టణ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు హడావుడిగా ప్రకటించడం విస్మయానికి గురి చేస్తుందని అన్నారు. కేవలం మూడు రోజుల వ్యవధిలో పేదలు ధృవీకరణ పత్రాలు ఎలా పొందుతారన్నారు. కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం జారీకి రెవెన్యూ శాఖలో కనీసం పక్షం రోజులు వ్యవధి పడుతోందన్న విషయం అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, భూక్యా దస్రు, జకునకల రాములు, పల్నాటి ప్రశాంత్, కొచ్చెర్ల జోసెఫ్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల సమయం పొడగించాలి : ఎంపీటీసీ మడకం విజయ

ములకలపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం సొంత స్థలం కలిగిన వారికి రూ.3లక్షలు అందించేందుకు దరఖాస్తుల స్వీకరణను మంగళ వారం ప్రారంభించిందని, 10వ తేదీ దరఖాస్తుల గడువును ముగిసేలా ఇవ్వడం సరికాదని... దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించాలని పాత గంగారం ఎంపీటీసీ మడకం విజయ అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైన్ టెండర్లకు సంబంధించి 15 రోజులు సమయం ఇచ్చిన కేసీఆర్ సారు నిరుపేదల ఇళ్ల విషయంలో మాత్రం రెండు రోజులు మాత్రమే గడువు ఇవ్వడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. మద్యం వ్యాపారులపై ఉన్న శ్రద్ధ పేదోళ్లపై లేకపోవడం కేసీఆర్ పనితీరుకు నిదర్శనమన్నారు. గృహలక్ష్మి ఇళ్ల దరఖాస్తుల పొడగింపు విషయంపై తక్షణమే స్పందించి ప్రకటన చేయాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేస్తామని ఆమె హెచ్చరించారు.




## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:



ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌టీయూ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు బి.మోహన్, కార్యదర్శి బి.స్వామిలు కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. జిల్లాలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సరైన టైటిల్ డీడ్ లేక, రిజిస్ట్రేషన్ కలిగిన భూమి లేదని, ఉన్న కొద్దిపాటి భూమి చాలా అధిక ధరల్లో ఉందని, రాష్ట్రంలోనే అతి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు ఉదోనయగులు గల జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వ ధరల్లో ఇండ్ల ప్లాట్లు కేటాయించాలని కోరారు. కమిటీతో కాలయాపన లేకుండా సీపీఎస్‌ను రద్దు చేయాలని, పీఆర్‌సీ కమిటీ వేసి 30 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని కోరారు.

## గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పొడిగించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:



ఇల్లు లేని పేదల కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం దరఖాస్తులకు గడువును పొడిగించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్యూన్‌బస్తీ 5వ వార్డులో ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గృహలక్ష్మీ పథకం దరఖాస్తులకు ప్రభుత్వం మూడు రోజులు గడువు ఇచ్చిందని, ఇది సరైంది కాదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు పేదలను ఊరిస్తూ ఉసురుమనిపిస్తుందని, అందుకు తాజాగా గృహలక్ష్మీ దరఖాస్తుల గడువునే నిదర్శనమని, సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి రూ.3 లక్షలు అందిస్తామని ప్రకటించి కొన్నేళ్లుగా ఊరిస్తూ వచ్చి లక్షల మంది పేదలకు ముడిపడి ఉన్న ఈ పథకానికి మూడే రోజులు ఇవ్వడమే కాకుండా దరఖాస్తుకు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు జత చేయాలనే నిబంధన విధించడంతో వీటిని మీ సేవా ద్వారా పొందాలంటే కనీసం వారం రోజులైనా పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, రాజేందర్, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.

## 102, 108 సేవలపై ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఆరా

ములకలపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేంద్ర మంగళవారం మండలంలో 102, 108 సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డి మండలాల్లో 108, 102 వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న ఎమర్జెన్సీ సేవలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకుని తొలుత రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అత్యవసర సమయంలో 108 వాహనంతో పాటు గర్భిణులు, బాలింతలకు 102 ద్వారా 24 గంటలూ వైద్యసదుపాయం అందేలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం బాలింతలు, కుటుంబసభ్యులకు వైద్య సేవలకు సంబంధించి అవగాహన కల్పించారు. సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వాహనాలను కండీషన్‌లో ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఫ్లీట్ కోఆర్డినేటర్ సాయికిరణ్, ఆయా మండలాల 108, 102 సిబ్బంది ఉన్నారు.

## రామాలయంలో నిత్యాన్నదానానికి విరాళం



భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వ ర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి సోమవారం గుంటూరుకు చెందిన బృంధావనం వెంకటాచార్యులు రూ.1,31,000ల విలువ గల చెక్కును దేవస్థాన ఇన్స్ పెక్టర్ కే.రామిరెడ్డికు అందజేశారు. శ్రీస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన ఈయన దర్శనాంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం





భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగా వించారు.

# సంజీవనిలా సహృదయ ఫౌండేషన్ సహాకారం

- స్పందించిన సున్నిత మనస్కులు 'తుళ్లుబెల్లు సునీత'
- ఆర్ధిక సహాయంతో ఆపన్నహస్తం
- ట్రస్టు నిర్వాహకురాలిపై ప్రశంసల వర్షం
- 'వార్త' కథనంతో ముందుకొస్తున్న దాతలు
- 'వార్త' పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు





చుంచుపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త: "ఆటో నడిపి కుటుంబాన్ని పోషించే ఆ తండ్రిపై మోయలేని భారం పడింది... చేతికందివచ్చిన కొడుకు తనకు సాయపడతాడని ఆశపడిన తండ్రికి నిరాశే ఎదురైంది... తన కమారుడికి వచ్చిన జబ్బును నయం చేయించేందుకు తాను చేసే కష్టం సరిపోవడం లేదు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టతరం అవుతున్న ఆ తండ్రికి కొడుకుని మంచి వైద్యం చేయించాలని రాత్రింబవళ్లు కష్టపడుతూ ఆటో నడిపి సంపాధించిన సంపాదన మందులకే పరిపోతుంది... ఇలాంటి దయనీయ స్థితిలో ఆ కుటుంబం కొట్టుమిట్టాడుతోంది... దాతల కోసం ఎదురుచూస్తోంది.." అంటూ 'వార్తా' దినపత్రికలో వచ్చిన కథనానికి దాతలు స్పందిస్తున్నారు... ఒక్కొక్కరుగా ముందుకొస్తూ ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు... అసలు బందుమిత్రులు, కుటుంబ సభ్యలను కూడాసరిగా చూసుకోలేని ప్రస్తుత పరిస్థితుల్లో సాటి వారికి సాయం కావాలంటే ఆర్థికంగా సాయపడేందుకు ముందుకు రావడం నిజంగా గ్రేట్ అంటూ పలువురు దాతలను ప్రశంసిస్తున్నారు. ఆర్థిక సాయం అటుంచితే కనీసం మాట సాయం కూడా చేయరు... అలాంటిది ఎవరో ఒకరు ఆపదలో ఉన్నారు... వారికి ఆర్థిక సాయం అవసరం... మీకు తోచినంత సాయం చేయండి అంటూపత్రికల్లో వచ్చే కథనాలకు స్పందించి వారి దాతృత్వంతో చేతనైనంత సాయం చేస్తున్న వారిని పొడిగేందుకు మాటలు సరి పోవంటూ పలువురు చెప్తున్నారు. దేవుడు నేరుగా రాకుండా ఇలా ఎవరో ఒకరి రూపంలో సహాయపడతాడు అనే మాటను వాస్తవం చేస్తున్నారు.

### - సంజీవనిలా 'సహృదయ ఫౌండేషన్' సహకారం

'వార్త' పత్రికలో వచ్చిన కథనానికి సహృదయ ఫౌండేషన్ వ్యవ స్థాపకురాలు తుళ్లుబెల్లు సునీత స్పందించారు. బాబూక్యాంప్‌కు చెందిన పెరక రాజేష్ కుమారుడు రాహుల్ బోన్‌క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయాన్ని శ్రీనగర్‌కాలనీ ఉపసర్పంచ్‌లగడపాటి రమేష్ ద్వారా తెలుసుకున్న ఆమె రూ.25 వేలు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తనవంతుసాయంగా ఆ కుటుంబానికి ఏదో ఒక విధంగా సహాయపడాలని నిర్ణయించుకున్న ఆమె ఈ మేరకు మంగళవారం నాడు ఆ నగదును సదరు కుటుంబానికి అందించారు. బాబూక్యాంప్‌లోని రాహుల్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఈ నగదును నేరుగా అందించారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ట్రస్టు నిర్వాహకురాలిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి రెండేళ్లు అవుతుందని, ఈ రెండేళ్లలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. ఆపదలో ఉన్న వారిని సంజీవనిగా ఆదుకోడమే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రవి, పుష్పరాజ్, ఈ శ్వర్, ప్రకాష్, కిరణ్, కే. వెంకటయ్య, శంకర్ పాల్గొన్నారు.

### - 'వార్త' పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

'వార్తా' పత్రిక ద్వారా తమకు న్యాయం జరుగుతోందని, తమ కుమారుడి గురించి తెలిసిన వారంతా తమకు ఏదో ఒక విధంగా సహాయ పడుతున్నారంటూ బాధిత కుటుంబ సభ్యులు పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమారుడి గురించి కేవలం తమ బందుమిత్రులు, తమ ఏరియా వారికిమాత్రమే తెలుసునని, కానీ ఇప్పుడు 'వార్తా' పత్రికలో వచ్చిన కథనంతో చాలా మందికి తెలిసిపోయిందని, అందుకే దాతలు ముందుకొచ్చి తమకు ఆర్థిక సాయం చేస్తున్నారంటూ వారు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. అయితే 'వార్తా' పత్రికలో వచ్చిన కథనాలను చూసి తాము స్పందించి ఆర్థికంగా సాయం చేసేందుకు ముందుకొస్తున్నామని దాతలు సైతం చెప్పున్నారు.



## కారుణ్య నియామక పత్రం అందజేసిన జీఎం పర్సనల్ బసవయ్య

### - నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్దతతో పనిచేయాలని సూచన

కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త: సింగరేణిలో ఉద్యోగం పొందిన వారు నిజాయతీ, క్రమశిక్షణ్ర, నిబద్దతతో పనిచేయాలని జీఎం పర్స నల్ బసవయ్య అన్నారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నలుగురికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. సెంట్రల్ వర్క్‌షాప్, ఎక్స్ ప్లొరేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జీఎం పర్స నల్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్, సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల్లో భాగంగా మహీవర్ధన్, ఎం.పాల్ రాజు, కే.శశితేజ, రిన్నీ సోఫియాలకు నియామక పత్రాలు అందజేశారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందడం చాలా అదృష్టం అని, నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్దతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్స నల్ కే.శ్రీణివాసరావు, డీవైపీఎం సుశీల్‌కుమార్, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్‌లు అజీజ్, స్వప్ననీల్, సింధుశ్రీ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల ఏర్పాట్లపై ఏరియా అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం కృష్ణయ్య, ఏరియా అధికారులు వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, రమేష్, శోభన్‌బాబు, శేషగిరిరావు, శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, అబ్దుల్ షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రిలో కాన్పులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి ఆసుపత్రి నందు కాన్పులు, ఆపరేషన్లు నిర్వహిం చబడుతున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి, డీజీఎం(పర్స నల్) ఎస్.రమేష్ మంగళవారం తెలిపారు. 2017 అక్టోబర్ తర్వాత మొదటి సారి ఆసుపత్రిలో ఈ నెల 8న సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పు చేసినట్లు సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ మాలతి, డాక్టర్ శ్రీనివాసరావు పిల్లల వైద్యనిపుణులు, మేయిన్ ఆసుపత్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో బి.ప్రవళికకు సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పు చేసినట్లు , తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ స్పందన, వైద్య సిబ్బంది సారా, పద్మావతి, నాగమణి, సౌందర్యవతి, శంకర్‌బాబు, నిరంజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్య పట్ల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలి

**-ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్**



భద్రాచలం ప్రభాతవార్త:

నిర్మాణం చేపట్టే భవనం గట్టిగా ఉండాలంటే పునాది అనేది పటిష్ఠంగా నిర్మించినట్లేనని గిరిజన పిల్లల చదువు అభివృద్ధి చెందాలంటే విద్య యొక్క పునాది గట్టిగా ఉండాలని, మీ పిల్లలను ఏ విధంగా చదివించుకుంటున్నారో గిరిజన పిల్లలను కూడా మీ పిల్లల భావించి చక్కటి విద్య అందించాలని, ఆ దిశగా హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల, వసతి గృహాల హెచ్‌ఎం, వార్డెన్లతో గిరిజన విద్యార్థుల చదువుపై, పదవ తరగతి ఫలితాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థుల యొక్క చదువు అనేది పటిష్ఠంగా ఉండాలంటే ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపయింగ్ నిర్వహించి పిల్లలకు విద్య పట్ల మక్కువ కలిగేలా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని, ఆదివారం మినహాయించి ఇతర సెలవు రోజుల్లో కూడా పిల్లలకు స్పెషల్ తరగతులు తీసుకోవాలని, ఐదవ తరగతి వరకు చదివే పిల్లలు టెస్ట్ బుక్, వర్క్ బుక్ చదివేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఐదో తరగతి వరకు చదివే పిల్లలు అభ్యాసికల మీద ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, పాఠశాల పని దినాలలో మాత్రం ఏ ఒక్క ఉపాధ్యాయుడు గైర్హాజరు కాకూడదని తప్పనిసరిగా పిల్లలపై శ్రద్ధ చూసి, విద్యాబుద్ధులు నేర్పించాలని, జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లలు 95 శాతం పిల్లలు పేరాగ్రాఫ్ చదివే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో డ్యూయల్ డెస్క్ బల్లలు తప్పనిసరిగా ఉంటాయని, పిల్లలు క్లాస్ రూములకు ప్రవేశించేటప్పుడు తప్పనిసరిగా ఉంటాయని, పిల్లలు క్లాస్ రూములకు ప్రవేశించేటప్పుడు తప్పనిసరిగా పాదరక్షలు ధరించి ఉండాలని, పాదరక్షలు ఎవరు బయట విడవకుండా చూడాలని, ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా డ్యూయల్ డెస్క్ బల్లలు ఉంచాలని, ఎక్కడైనా లేవని మా దృష్టికి వస్తే సంబంధిత ఏటీడీఓలు, హెచ్‌ఎంలపై శాఖ పారమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలు అంకంపాలెం, డి.గొల్లగూడెం ఆశ్రమపాఠశాలలు మినహాయించి, మిగతా పాఠశాలల్లో చాలా తక్కువగా వచ్చిందని, ఇకముందు ఇటువంటి పొరపాట్లు జరగకుండా ఇంగ్లీష్, సైన్స్, గణితం, సబ్జెక్టులకు ప్రత్యేక తరగతుతలు నిర్వహించి 100 శాతం రిజల్ట్ వచ్చేలా హెచ్‌ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు, కృషి చేయాలని అన్నారు. పదో తరగతి పరీక్షలలో ఏ గ్రేడ్ సాధించిన అంకంపాలెం హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, డి.గొల్లగూడెం హెచ్‌ఎం విజయలక్ష్మిని ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున వారికి ప్రత్యేకంగా ఆహ్వానం పలుకుతున్నాని అన్నారు. ఈనెల 25



వరకు పాఠశాలల్లోని గిరిజన విద్యార్థుల పట్ల తీసుకున్న సౌకర్యాల గురించి పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు తయారు చేసి సక్రమంగా పాఠశాలలు నడిచే విధంగా చూడాలని అన్నారు. పదవ తరగతి ఫలితాలు రావడానికి నిర్లక్ష్యం వహించిన ఏహెచ్‌ఎస్ ఖమ్మం హెచ్‌ఎం, టీచర్లను పనిష్మెంట్‌గా మారుమూల గుండాల ఆశ్రమ పాఠశాలకు పంపిచాలని, అలాగే ఎస్‌టిబిహెచ్ వార్డెన్, పివి ప్రాజెక్ట్ హెచ్‌ఎం రాంబాబును చర్లకు పంపించాలని, పాఠశాలల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించినందుకు ఖమ్మం ఏసీఎంఓ రాములను ఆ హోదా నుంచి తొలగించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మంకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏసీఎంఓ రమణయ్య, రాములు, ఏటీడీఓలు నరసింగరావు, తిరుమలరావు, రూపా దేవి, చంద్రమోహన్, జిసిడిఓ అలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## గృహ లక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోండి

**-తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్**

భద్రాచలం ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు భద్రాచలంలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారికి తెలంగాణ ప్రభుత్వం నుండి గృహ లక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేయుటకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలంలో ఖాళీ స్థలం ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు నేరుగా దరఖాస్తులను మండల రెవెన్యూ అధికారి(తహసిల్దార్) భద్రాచలంల కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన కౌంటర్ నందు అందజేయవలసిందిగా శ్రీనివాస యాదవ్ తెలియజేశారు. దరఖాస్తు ఫాంతో పాటు ఆహార భద్రత కార్డులో ఉన్న మహిళలు పాస్ ఫోటోలు 2, ఆధార్ కార్డు జిరాక్స్, ఆహార భద్రత కార్డు జిరాక్స్, ఎలక్షన్ కార్డ్ జిరాక్స్, బ్యాంకు అకౌంట్ బుక్ జిరాక్స్, ఇంటి స్థలం యొక్క దస్తావేజులు, కులం ధృవీకరణ సర్టిఫికెట్ జిరాక్స్, ఆదాయం ధృవీకరణ సర్టిఫికేట్ జిరాక్స్, నివాసం ధృవీకరణ సర్టిఫికేట్ జిరాక్స్ అందజేయాలని, దరఖాస్తులు ఈనెల 10వ తేదీ వరకు మాత్రమే స్వీకరించబడతాయని ఆయన వివరించారు.

## ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ఐటిడిఏ పీవోకు ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త:



బుధవారం జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్‌కు ఆహ్వానం పలకడం జరిగిందని భద్రాద్రి ఆదివాసి సమితి అధ్యక్షుడు పూణేం కృష్ణ దొర, ప్రధాన కార్యదర్శి పాయం రవి వర్మ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలోని పీవో ఛాంబర్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమం యొక్క ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు అంబేద్కర్ సెంటర్‌లో ఉనన ఆదివాసీ అమరవీరుల విగ్రహాలకి భద్రాచలం గౌరవ శాసనసభ్యులు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చేతుల మీదుగా పూలమాలలో, ఆదివాసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం, ఆదివాసీ గీతాలాపన ఉంటుందని, ఉదయం 10 గంటల నుండి 10:30 గంటల వరకు ర్యాలీ ద్వారా వచ్చి పాత మార్కెట్‌లో ఉన్న కొమరం భీమ్ రాణి దుర్గావతి విగ్రహాలకు పూలమాలలు వేసే కార్యక్రమం ఉంటుందని, ఉదయం 10:30 గంటల నుండి 11 గంటల వరకు భారీ ర్యాలీ ద్వారా గిరిజన భవనం వరకు చేరుకోవడం జరుగుతుందని, ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు గిరిజన భవనం వద్ద ఆదివాసీ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 12 గంటల నుండి 1 గంట వరకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు, ఆదివాసీ నాయకుల ప్రసంగం ఉంటుందని వారు తెలుపుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి అన్ని గిరిజన సంఘాల నాయకులు తప్పకుండా హాజరు కావాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళా చైతన్య శక్తి కొండూరు సుధారాణి, ఆదివాసీ తెగల సమన్వయ కర్త కన్నరాజు తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ ఎడిటర్ జహీర్ అలీఖాన్ మృతికి జర్నలిస్టు సంతాపం

ఖమ్మం, ఆగస్టు 8, ప్రభాతవార్త ః



ప్రముఖ సీయాసత్ ఉర్దూ ధినపత్రిక సీనియర్ ఎడిటర్ జహీర్ అలీఖాన్ మృతికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదివానారాయణ, చిర్రా రవి మంగళవారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ప్రముఖ సియానత్ ఉర్దూ దినపత్రికలో ఆయన చేసిన సేవలు మరవ లేనివని, అత్యంత ప్రాచుర్యం పొందిన పత్రికలో సీనియర్ ఎడిటర్‌గా బాధ్యతలు చేపట్టిన జహీర్‌అలీఖాన్ అందరి చేత మంచి పేరును సంపాదించుకున్నారని, అటువంటి మహానీయుడు భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి "జూవెలిన్ త్రో" లో 'హార్వెస్ట్' కి ప్రథమ స్థానం

ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 8, ప్రభాతవార్త ః

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-18 బాలికల జూవెలిన్‌తో విభాగంలో తమ విద్యార్థిని ప్రథమస్థానం సాధించారని 'హార్వెస్ట్' గ్రూప్ ఆప్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్ పార్వతిరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నెల 7న జాతీయ జూవెలిన్ డే సందర్భంగా హన్మకొండ జెఎన్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి-18 బాలికల జూవెలిన్‌తో విభాగంలో తమ కళాశాల విద్యార్థిని దాసరి నవ్యశ్రీ 18,29మీటర్ల విసిరిఅండర్ ప్రథమ స్థానం సాధించిందని వారు వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి తమ విద్యార్థిని ప్రథమస్థానం సాధించడం అభినందనీయమన్నారు. పతకంతో పాటు, మెరిట్ సర్టిఫికెట్ సాధించడం జరిగిందన్నారు. విద్యార్థినిని అభినందించి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలాషించారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ ధ్రువపత్రాలను కళాశాలకు వచ్చి సమర్పించాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల(పురుషులు) మణుగూరు(మిట్టగూడెం) నందు తక్షణ ప్రవేశముకై ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ ధ్రువపత్రాలను నేరుగా కళాశాలకు వచ్చి సమర్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరాఇనకి ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు బీఎస్సీ, ఎంపీసీ, ఎంపీసీఎస్, బీకాం(సీఏ), హెచ్‌ఈపీ, ఈఈపి గ్రూపుల నందు మిగిలి ఉన్న సీట్ల కోసం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు గడువు ఈనెల 11 నుండి 20వ తేదీ వరకు కలదని, 21వ తేదీన దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తదుపరి మెరిట్ జాబితా వెలడిస్తామని తెలిపారు. ఇంకా ఏమైనా వివరాల కొరకు 790109 7698, 767589001,9705960583 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.




# పేదరికం వెంటాడినా పట్టుదలతో ప్రభుత్వ కొలువు సాధించా

**-నేటి యువతకు**

**ఆదర్శం.. వెంపటి పవన్**

*మణుగూరు రూరల్,ఆగష్టు 08 ప్రభాతవార్త:*

నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి కృషి,పట్టుదలతోపాటు అమ్మనాన్న,అన్నయ్య ప్రోత్సాహంతో తాజాగా వెలువడిన సివిల్ ఎస్సై ఫలితాల్లో 259 మార్కులు పొంది ఎస్సై కొలువు సాధించాడు పవన్. మండలంలోని కూనవరం గ్రామ పంచాయితీ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన వెంపటి కృష్ణ,రమ దంపతుల కుమారుడు పవన్,తన తండ్రి టైలరింగ్ చేస్తూ..చదివించడానికి ఆర్థిక ఇబ్బందులు పడ్డారని,కుటుంబం పడే బాధలు చూడలేక పట్టుదలతో చదివి ఎస్సైగా సెలక్ట్ అయ్యానని పవన్ గర్వంగా చెబుతున్నాడు. 9వ తరగతి వరకు మణుగూరు పివీ కాలనీ ఎక్స్‌లెంట్ పాఠశాలలో చదివి,10వ తరగతి సింగరేణి





పాఠశాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాడు. ఇంటర్ కొత్తగూడెం నలంద కళాశాలలో, బీటెక్ కోదాడ అనురాగ్ కళాశాలలో పూర్తి చేసి..హైద్రాబాద్ టిసిఎఫ్ పరవాస్తు క్రియేషన్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ తీసుకుంటూ..ఇటీవల 2022లో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ప్రతిభ కనబర్చి తన లక్ష్యాన్ని సాధించాడు. సివిల్ ఎస్సైగా ఎంపికై తన తల్లిదండ్రులకు,గ్రామానికి పేరు తెచ్చి పెట్టాడు. నాకు ఈ జాబ్ రావడానికి కారణం నా తల్లిదండ్రులు,టిసిఎఫ్ ఫౌండేషన్ మధుకర్ సార్ ప్రోత్సాహం అంటున్నాడు పవన్. ప్రతిఒక్క పేదింటి కుటుంబానికి చెందిన నిరుద్యోగ యువత అధైర్య పడవద్దని పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చు అన్నారు. భద్రాద్రి జోన్‌లో ఐదుగురు ఎస్సైలుగా కొలువులు సాధించడం పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ చిత్తశుద్దితోనే సాధ్యమ న్నారు. ఈ సందర్భంగా కూనవరం సర్పంచ్ ఏనిక ప్రసాద్, గుడిపూడి కోటేశ్వరరావు, వల్లభనేని రమణ, పవన్ తల్లిదండ్రులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## బాధితుడి వైద్యఖర్చులకు ఎంఎంఎస్ఎస్ ఆర్థికసాయం


*అశ్వాపురం,ఆగస్టు08,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని గొల్లగూడెం పంచాయతీలో అనారోగ్యంతో బాధపడుతున్న రఘును మంగళవారం ముస్లిం మైనారిటి సంక్షేమ సమితి నాయకులు పరామర్శించారు.బాధితుడి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వైద్యఖర్చులకు 5వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటి సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా,మండల అధ్యక్షులు షేక్ సత్తార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ అజీజ్,మైనారిటి సీనియర్‌సభ్యులు షేక్ మునీర్,షేక్ నజీమ్,షేక్ జుబేద్ పాషా,సయ్యద్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

*మణుగూరు రూరల్,ఆగష్టు 08 ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలైన ప్రజలు ఇళ్ళు నిర్మించుకోవాలనుకునే వారికి రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందించే విధంగా గృహలక్ష్మి పథకం క్రింద దరకాస్తుల స్వీకరణను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 10వ తేది గురువారం సాయంత్రం 5గం లోపు మణుగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపిడివో చంద్రమౌళి తెలిపారు. కుటుంబంలో మహిళ పేరుతో గృహలక్ష్మి పథకం మంజూరు అవుతుందన్నారు. ఆదార్‌కార్డు జిరాక్స్, మహిళ పేరుతో ఇల్లు కట్టదలుచుకున్న ఖాళీ ప్లాటు(స్థలం) వివరాలు తెలపాలన్నారు. అదేవిధంగా రెండో విడత దళితబంధు పథకం అర్హత కలిగిన లబ్దిదారులు ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 8 :*

మండలంలోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలు బుగ్గ, ఖమ్మంతోగు, బుడుగులలో మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. మారుమూల గ్రామాలకు వైద్య సిబ్బంది వాగులు దాటుతూ కాలినడకన వెళ్లి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో 124 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు మరో 18 మందికి రక్తనమూనాలు సేకరించినట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, పుష్పరాణి, రాంప్రసాద్, కౌసల్య, ఉమేష్, రామలక్ష్మి, రాధ, భవానీ తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ లేక ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

*అశ్వాపురం,ఆగస్టు08,ప్రభాతవార్త.*

అశ్వాపురం తహశీల్దార్ సీటు ఖాళీగా వుండటంతో మండల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రాష్ట్రవాప్తంగా జరిగిన అధికారుల బదిలీలలో భాగంగా ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించిన ఎం.ఎ రాజు ఖమ్మం జిల్లా వేంసూరుకు వెళ్ళగా ఆయన స్థానంలో గుండాల తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించిన నాగదివ్య అశ్వాపురం తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని మండల ప్రజలు ఆశించారు.పదిరోజులైనా తహశీల్దార్ పోస్ట్ ఖాళీగానే వుండటంతో వివిధ పనులపై తహశీల్ కార్యాలయానికివచ్చే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.కుల,గ్యాప్,రెసిడెన్సీ సర్టిఫికెట్ల కొరకు విద్యార్ధులు, భూములకు సంబంధించిన పనులపై రైతులు,ప్రభుత వ్వం గృహలక్ష్మి పథకానికి మార్గదర్శకాలు జారీ చేసిందని,దరఖాస్తు చేసుకోవడానికి గడువు తక్కువగా వుండటంతో ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ, తహశీల్దార్ లేరనడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు.మండలానికి వెంటనే తహశీల్దార్‌ను నియమించాలని,గృహలక్ష్మి పథకానికి గడువు పెంచాలని మండలప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రేపు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం

*అశ్వాపురం,ఆగస్టు08,ప్రభాతవార్త.*

ఈనెల10న(రేపు)గురువారం మధ్యాహ్నం 3గంటలకు మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు,భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య,పార్టీ రాష్ట్ర ప్రచారకమిటి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతునాన్నరని పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఈ నెల 10 లోపు గృహ లక్ష్మి పథకం ధరఖాస్తులు అందజేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 8 :*

ఈ నెల 10 సాయంత్రం 5 గంటల వరకు గృహలక్ష్మి పథకం కోసం ధరఖాస్తులు అందజేయాలని మణుగూరు ఎంపీడీవో కె.చంద్రమౌళి తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ప్రజలు గృహలక్ష్మి పథకం కోసం ధరఖాస్తులను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. రెండో విడత దళిత బంధు పథకం పొందగోరు లబ్ధిదారులు అర్హత కలిగిన వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ధరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 8 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 నందు అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక, వాగ్గేయకారుడు, ప్రజా గాయకుడు గద్దర్(గుమ్మడి విఠల్‌రావు) సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో ఏరియా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ గద్దర్ లేని లోటు ఏవరూ తీర్చలేనిదని తెలంగాణ ప్రజల హృదయపు పలకపై చెరగని ముద్ర గద్దర్ అని ఆయన మృతి కార్మికోద్యమానికి కూడా తీరని లోటు అన్నారు. తొలుత ప్రజా యుద్ధ నౌక గద్దర్ అమరహే అంటూ పెద్దపెట్టున నినదించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్మిక సంఘాల నాయకులు వి.ప్రభాకర్‌రావు, నాసర్ పాషా, మేకల ఈశ్వర్, వెంకటరత్నం, బైరి శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ స్పాట్ అడ్మిషన్‌కు కాలేజీలో సర్టిఫికెట్లు అందజేయాలి

**-మణుగూరు గిరిజన సంక్షేమ గురుకుల**

**బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మనీషా**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 8 :*



2023-24 విద్యాసంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల(బాలుర) డిగ్రీ కళాశాల మణుగూరు నందు స్పాట్ అడ్మిషన్ కొరకు విద్యార్థులు సర్టిఫికేట్లు నేరుగా కాలేజీలో అందజేయాలని ప్రిన్సిపాల్ మనీషా తెలిపారు. ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు(మిట్టగూడెం)లో నిర్వహించబడుతున్న గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంంత్సరం పాస్ అయిన విద్యార్థులు బీఎస్సీ, ఎంపీసీ, ఎంపీసీఎస్, బీకాం(సీఏ), హెచ్ఈపీ, ఈఈపీ గ్రూప్‌లకు గురుకులం నందు మిగిలి ఉన్న సీట్ల కోసం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధరఖాస్తు గడువు ఈ నెల 11 నుండి 20 తేదీ వరకు ఉందని, 21 తేదీన ధరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు తదుపరి మెరిట్ జాబితా వెల్లడిస్తామని తెలిపారు. ఇతర పూర్తి వివరాలకు 7901097698, 9705960583లకు సంప్రనదించాలని తెలిపారు.

## మంత్రి హామీతో సమ్మె విరమించిన కార్మికులు



*దమ్మపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:*
రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబల్లి దయాకర్‌రావు హామీతో గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం సమ్మె విరమించారు. 34రోజులుగా సమ్మె చేస్తున్న క్రమంలో జెఏసి నాయకులతో జరిగిన చర్చల్లో కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి నెరవేరుస్తానని, సమ్మె విరమించి విధుల్లో చేరాలని మంత్రి కోరారు. ఈ నేపథ్యంలో 10రోజుల్లో డిమాండ్‌లు అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు నేటి నుండి విధుల్లో పాల్గొనన్నట్లు నాయకులు యార్లగడ్డ భాస్కరరావు తెలిపారు. మంత్రి హామీని నిలబెట్టుకోవాలని లేనియెడల అత్యవసర సేవలను సైతం బంద్ చేసి సమ్మెచేస్తామన్నారు. అనంతరం కార్మికులకు నిమ్మరసం ఇచ్చి సమ్మెను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, తంగెళ్ళమూడి శివకృష్ణ, మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువును పెంచాలి

*కామేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త :*
గృహలక్ష్మీ పథకం కొరకు అర్హులైన వారు ధరఖాస్తు చేసుకునేందుకు 3రోజుల సమయంతో ముగించడం సరికాదని గడువును పెంచాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ ప్రభుత్వాన్ని మంగళవారం కోరారు. కేవలం 3రోజులలో కులం, ఆదాయం సర్టిఫికెట్ వస్తుందా...? నిజంగా ఈ గృహలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం చిత్తశుద్ధితో పేద ప్రజలకు అమలు చేయాలని అనుకుంటుందా...? పేద ప్రజలకు ఈ పథకం వర్తించాలంటే గడువు పెంచక తప్పదని అన్నారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ అని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం అర్హులైన వారందరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు మంజూరు చేయలేదన్నారు. ఈ గృహలక్ష్మీ పథకాన్ని మహిళల పేరు ఉంటేనే వర్తిస్తుందని అంటున్నారు. కొంత మంది, మగవారిపేరుతో ఉంటే అట్టి స్దలానలు కూడా వర్తింపచేసే విధంగా గడువుపెంచాలని ఆయన కోరారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

### కామేపల్లి నేమ్ బోర్డుతో బస్ సర్వీస్‌లను కొనసాగించాలి

*కామేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త :*
కామేపల్లి నేమ్ బోర్డులో ఖమ్మం నుండి ఆర్టీసీ బస్ సర్వీసులను ఊట్కూరు, గాదెపాడు వరకు కొనసాగించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, భూ సంరక్షణ రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్ మంగళవారం ఆర్టీసీ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై కామేపల్లి మండల అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిదులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రోడ్డు రవాణా శాఖ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ కూడా ఈ మేరకు కృషి చేయాలని కోరారు. ఖమ్మం నుండి ఇల్లందుకు సుమారుగా 15బస్సులు నడుస్తున్నాయని, వాటిలో 5బస్సులను కామేపల్లి బోర్డుతో కామేపల్లి మీదుగా ఇల్లందు వరకు నడిపంచాలని కోరారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## తండ్రిని చంపిన తనయుడు అరెస్ట్

*కామేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త :*
కన్న తండ్రిని కొట్టి చంపిన కుమారుడిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు సింగరేణి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై బి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కామేపల్లి మండలం గోవిందాల గ్రామంలో లకావత్ సక్రును అతని పెద్ద కుమారుడు లకావత్ నాగేశ్వరరావులు భూ పంపిణీ తగాదాల నేపథ్యంలో కొట్టి గాయపరచడంతో మృతి చెందాడు. ఈ సంఘటన వివరాలు పేర్కొంటూ మృతుడు సక్రు భార్య లాలి స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తండ్రిని చంపిన తనయుడు నాగేశ్వరరావుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు వారు తెలిపారు.

## సమ్మె విరమించిన పంచాయతీ కార్మికులు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:*
గత 34రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో మంగళవారం కార్మికులు సమ్మె విరమించారు. కార్మికుల సమస్యలపై పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీమేరకు సమ్మెను తాత్కాలికంగా విరమించేందుకు రాష్ట్ర జెఏసి ఇచ్చిన పిలపు మేరకు సమ్మె విరమిస్తున్నట్లు కార్మికులు తెలిపారు. తమ సమ్మెకు సహకరించిన రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు, వ్యాపారులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నుండి యదావిధిగా విధుల్లోకి హాజరౌతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక జెఏసి నాయకులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకోండి:ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:*



ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి అర్హులైన ప్రతీఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మండల ప్రజలకు తెలియజేశారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్వంత ఇల్లులేని నిరుపేదలకు ముఖ్యమంత్రి కెసిఆర్ గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3లక్షలు మంజూరి చేయనున్నట్లు తెలిపారు. జీవో నెంబర్ 25 ప్రకారం మండలంలోని అర్హులైన పేదలు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు గాఉ మహిళ పేరుతో స్థల దృవీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, నివాస దృవీకరణ పత్రం, ఆదాయ దృవీకరణ పత్రం, కుల దృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జతచేసి ఈనెల 10వ తేదీ లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలని అన్నారు.

### దరఖాస్తు దారులకు గమనిక

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకొనే వారికి ఎంపిడిఓ శ్రీనివాసరావు ముఖ్య సూచన చేశారు. గృహలక్ష్మికి సంబంధించి కుల దృవీకరణ, ఆదాయ దృవీకరణ, నివాస దృవీకరణ పత్రాలు లేక పోయినప్పటికి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన సమయానికి అందజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## చిచ్చోడిగుంపులో పూజ ప్రచారం



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని చిచ్చోడిగుంపులో టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ మంగళవారం ఇంటిటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ మానిఫెస్టోను గడప గపడకు అందజేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూసి పాండురంగ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## స్మశానవాటికకు వెళ్లే వంతెనను నిర్మిస్తాం



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*
పురపాలకం పరిధిలోగల రెండవ వార్డులో స్మశానవాటికకు వెళ్లే దారిలో ఉన్న వంతెన కూలిపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్న విషయం గ్రహించామని త్వరలోనే వంతెన నిర్మాణాన్ని పూర్తిచేస్తామని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం రెండవ వార్డులో పర్యటించివార్డులో నేరుగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వంతెనకు సంబందించి టెండర్ ప్రక్రియ పూర్తైందని ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ సహకారంతో పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా వార్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ఏర్పాటులో ధ్వంసమైన రహదారులను బాగుచేస్తామని, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలను చేపడుతామని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి కష్టాలతో ఇబ్బందులు పడ్డ వార్డల ప్రజల కష్టాలను తీర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్ కటకం పద్మావతి,ఆర్ఐ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ, ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో ఆదివాసీలకు ముప్పు




*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*
మోదీ పాలనలో ఆదివాసీలకు రక్షణ కరువైందని మణిపూర్ ఘటనతో తేటతెల్లమైందని పౌరహక్కుల సంఘం ఉమ్మడిజిల్లా అధ్యక్షులుసింగు ఉపేందర్‌రావు, పీవైఎల్‌రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేశ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సంద్భంగా ఎన్డీ ప్రదర్శన నిర్వహించి పీవైఎల్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మోశాళ్ల సుగుణ అధ్యక్షతన సదస్సును నిర్వహించారు. కేంద్ర, ఆర్‌ఎస్‌ఎస్ సంగ్ పరివార్, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే మణిపూర్‌లో ఆదివాసీలపై దాడులను జరుపుతున్నాయని ఆరోపించారు. కార్పోరేట్ శక్తులకు ఖనిజ సంపదను దోచిపెట్లే కుట్రలో బాగంగానే ఈ దాడులుజరుగుతున్నాయని అన్నారు. . ఆదివాసీ ఉద్యమాలతో సాధించుకున్న హక్కులు, చట్టాలు, రాజ్యాంగ రక్షణలను బొందపెట్టేందుకే మోదీ ప్రభుత్వం అటవీ హక్కు సంరహక్షణ నియమాలను తీసుకొచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నాగలక్ష్మి, చింత లాలమ్మ, నోముల బానుచందర్, పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆఫీస్‌లో గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*



ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంలో గృహలక్ష్మి ఇళ్ల దరఖాస్తుల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి కార్యక్రమాన్ని అర్హులందరు సద్వినియోగంచేసుకోవాలన్నారు. దరఖాస్తుకు రెండు పాస్‌ఫోటోస్, ఆదాయ దృవీకరణ, రేషన్ కార్డు, క్యాస్ట్ (కుల), ఓటర్ ఐడీ కార్డు ప్రతులను జతచేయాలన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు దరఖాస్తులను కార్యాలయంలో అందించాలని అన్నారు.

## తల్లిపాలతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు

*మరిపెడ, ఆగస్టు08,ప్రభాతవార్త*
పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడంతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడంతోపాటు వారికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మున్సిపాలిటి చైర్‌పర్సన్ సింధూరకుమారి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎస్సి కమ్యూనిటి హాలులో మరిపెడ ఐసిడిఎస్ సిడిపివో శిరీష ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గర్భిణీలకు స్త్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రసన కార్యక్రమాలను చేపట్టారు. తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలన్నారు. పిల్లలకు డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకున్నట్లైతే తల్లితోపాటు పుట్టబోయే బిడ్డ సంపూర్ణంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజు, సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, పాల్గొన్నారు.




# నాలుగేళ్లుగా నాన్చుతున్న నిధులు

- వేతన బకాయిలకు నోచుకోని విద్యావాలంటీర్లు- ఉమ్మడి జిల్లాలో వెయ్యిమంది కి పైగా బాధితులు
- ట్రెజరీకి వచ్చి వెనుకకు మరలుతున్న వైనం

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:** సమాజానికి ఉత్తమ పౌరులను అందించే పనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను నింపేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా ఎంచుకున్నదే విద్యావాలంటీర్ల వ్యవస్థ. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ వ్యవస్థకు ఎలాగో నీళ్లొదిలారు. కానీ నాలుగేళ్ల క్రిందట విద్యావాలంటీర్లుగా పనిచేసిన వారికి వేతన బకాయిలు అందించడంలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ 2019-20 విద్యా సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 566 మంది విద్యావలంటీర్లు తమ విధులను నిర్వర్తించారు. ఆ విద్యాసంవత్సరానికి సంబంధించి బకాయి నిధులు జిల్లాలోని 22 మండలాల్లో ఉన్న 566 మందికి గాను కోటి నలభైఎనిమిది లక్షల ఏభై అయిదువేల ఆరువందల తొంభైనాలుగు రూపాయలు అక్షరాల చెల్లించాల్సి ఉంది. వీరితో పాటు ఉమ్మడి ఖమ్మంలో కూడా 400 పైగా




వలంటీర్లకు బకాయిలు చెల్లించాల్సి ఉందని సమాచారం. ఆ ఏడాది కరోనా మహమ్మారి పుణ్యమా అంటూ సకాలంలో వేతన నిధులు విడుదలచేయడం కుదరలేదు. దీనితో 2020-21, 2021-22, 2022-23, తాజాగా 2023-24 అంటే గడచిన నాలుగేళ్లనుండి వీరి బకాయిలకు సంబంధించిన నిధులు విడుదల చేసినట్లు పత్రికల్లో రావడం అవి ఆదేశాల ద్వారా ట్రెజరీలకు రావడం జరుగుతుంది కాని ఫ్రీజింగ్ పేరుతో అట్టి నిధులు నేరుగా విద్యావలంటీర్ల అక్కౌంట్లలోకి జమ కావడం లేదు. ఈ విషయంపై ప్రభాతవార్త గతంలోనే పతాక శీర్షికన "నయవంచన" అంటూ వారి గోడును అటు అధికారులకు ఇటు పాఠకులకు అందచేసింది. ఇదే అంశంపై గత మార్చి నెలలో జరిగిన ప్రజావాణిలో గౌరవ జిల్లా కలక్టరుకు కూడా వలెంటీర్‌లు తమ గోడును విన్నవించుకున్నారు. అయినప్పటికీ అట్టి బకాయిలు జమకాక పోగా మళ్ళీ నిధుల విడుదల అంటూ పత్రికల్లో ప్రకటనలు వెలుడ్డాయి. దీనితో ఆశ చావని విద్యావలంటీర్లు ఇకనైనా వారి వేతనాలు రాకపోతాయా అంటూ ఎదురు చూస్తున్నారు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖను ఏ మాత్రం తప్పుపట్టాల్సిన అవసరం లేదు గాని ఉన్నత స్థాయి యంత్రాంగంపై మాత్రం నిందమోపక తప్పదు. ఈ విషయంపై పూర్తి అవగాహనకు వచ్చినవారు వారి గోడును వింటే ఎవరైనా ముక్కున వేలేసుకుంటారనే కనీస విజ్ఞత లేని దుస్థితిలో రాష్ట్రస్థాయి నిర్వహణా యంత్రాంగం ఉండటం శోచనీయం. ఇకనైనా విద్యావలంటీర్ల వేతనాలు వారి అకౌంట్లలో జమ అవుతాయో లేదో వేచి చూడాల్సిందే.

# మందకొండిగా రైతుబంధు సాయం

-రైతుబంధు సాయం కోసం తప్పని ఎదురు చూపు-ఐదెకరాల్లోపు రైతులకు డబ్బులు జమ

-ఐదెకరాల పైబడిన రైతులకు ఇంకా జమకాని నగదు

**దమ్మపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు(పంట పెట్టుబడి మద్దతు పథకం) మందకొండిగా సాగుతోంది. ఆరుగాలం కష్టపడే అన్నదాతలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు గాను ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకాన్ని రూపొందించారు. కాగా ఈ ఏడాది జూలై ముగిసి ఆగస్టు నెల వచ్చినప్పటికి చాలా మంది రైతులకు పెట్టుబడి సాయం ఇప్పటి వరకూ అందలేదు. దీంతో పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.5వేల చొప్పున జూన్ 26న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట పెట్టుబడి



సాయంను రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించింది. ఈ క్రమలో ఈ ఏడాది పంట సాయంను అరకెరం నుండి మొదలు పెట్టి విడతల వారీగా అందించుకుంటూ వచ్చింది. దీంతో ఐదు ఎకరాల లోపు రైతులు రైతుబంధు పంట సాయం వారి వారి ఖాతాల్లో జమ కాబడింది. మిగతా రైతులు రైతుబంధు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపు 45రోజులకు పైబడి నుండి ఐదు ఎకరాలు మించి భూమి ఉన్న రైతులు పంటసాయం కోసం ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు రైతుబంధు రూపంలో పంట సాయం వస్తుందనే నమ్మకంతో దళారుల వద్ద అప్పులు తీసుకువచ్చి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికి రైతుబంధు అందక పోవడంతో తెచ్చిన అప్పులపై వడ్డీ పెరుగుతున్నాయని రైతులు మదనపడుతున్నారు. ఈ క్రమంలో ఆ రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. అయితే ప్రభుత్వం వెంటనే మిగతా రైతులకు కూడా పంట సాయం ఖాతాలో జమ చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

## నేడు కొమరం భీమ్, సోయం గంగులు విగ్రహాలు ఆవిష్కరణ



**దమ్మపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం దమ్మపేటలో నేడు కొమరం భీమ్, సోయం గంగులు విగ్రహాలను ఆవిష్కరిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. దమ్మపేట మండల పరిషత్ కార్యాలయం పక్కన కొమరం భీమ్, సోయం గంగులు నిర్మించగా నేటి ఉదయం 10గంటలకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం, కోర్స వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 34వ రోజుకు చేరిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 34వ రోజుకు చేరుకుంది. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే మా మొక్క న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు అశ్వారావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ ఆధ్వర్యంలో మద్యాహ్నం బోజనాలను ఏర్పాటు చేశారు. భోజనాలు ఏర్పాటు చేయడం పట్ల కార్మికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక జెఏసి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగిజావ పంపిణీ



**దమ్మపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేసిన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మి మంగళవారం ప్రారంభించారు. మండల పరిధిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. అనంతరం ఎంఇఓ మాట్లాడుతూ పిల్లలందరూ తప్పకుండా రాగిజావ తాగాలని కోరారు. విద్యార్థులకు బలవర్థకమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు గాను ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రతీ ఒక్క విద్యార్థి ఈ రాగిజావ త్రాగే విధంగా చూడాలని అన్నారు. అనంతరం పలు పాఠశాలలను సందర్శించి రాగిజావ పంపిణీని పరిశీలించారు.

## గృహలక్ష్మీ పథకం గడువు పొడిగించాలి

**దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 08, ప్రభాతవార్త:** గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం రెండు రోజులు గడువు ఇవ్వడంతో పేద ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని, వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉండటంతో వారు సమయానికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండదని, కుల సర్టిఫికెట్, ఆధార్, రేషన్, ఆధాయ తదితర సర్టిఫికెట్లు పొందడానికి వారం రోజులు సమయం పడతుందని, ఇవేమీ లేకున్నా దరఖాస్తు దారులకు అవకాశం కల్పించాలన్నారు. అర్హులైన పేదలకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇంటింటికీ కాంగ్రెస్ పథకాలు ప్రచారం

**దమ్మపేట ఏజెన్సీ , ఆగస్టు 08, ప్రభాతవార్త:** బంజార కాలనీలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ ఇంటింటి ప్రచారం చేపట్టారు. హలో గుడ్ మార్నింగ్ కార్యక్రమంతోనూ, పల్లె నిద్ర కార్యక్రమంతో ప్రజలతో మమేకమై ఇంటింటింటికీ తిరుగుతూ వారి ససమ్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ చేపట్టబోయే సంక్షేమ పథకాల మాన్ ఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.

## జాయింట్ కలెక్టర్‌ను సత్కరించిన ఎంపిపి



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబును స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మంగళవారం ఘనంగా సత్కరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా అశ్వారా వుపేట వచ్చిన నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటి సుచిత్ర, ఎంపిడిఓ కార్యాలయ సూపరింట్‌డెంట్ శ్రీనివాసరావు, యుడిసి కుమారి, ఎల్‌డిసి ప్రసాద్, నులకాని శ్రీను పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పెంచాలని ఆందోళన

## మున్సిపాలిటీ ముందు బైఠాయించిన అఖిలపక్ష నాయకులు



వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి ఆక్రమణలు తొలగించి వంద అడుగులు రోడ్డు పెంచాలని మంగళవారం అఖిలపక్ష పార్టీ





ఆధ్వరనయంలో ఆందోళన చేపట్టారు. స్థానిక రింగు రోడ్డు వదనద రాస్తారోకో నిర్వహించి మున్సిపాల్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా తమ షాపులు అక్రమంగా తొలగించారని కట్ల ఉపేందర్ అనే యువకుడు పెట్రోల్ పోసుకున్నాడు. అక్కడున్న పోలీసులు, నాయకులు అతనిని రక్షించారు. రింగు రోడ్డు నుంచి రిజర్వాయర్‌కు వెళ్లే దారి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, కోటి రూపాయలతో నిర్మించే ఈ దారిని రెండు ప్రక్కల సమానంగా తొలగించి వంద అడుగులు చేయాలని అన్నారు. వైరా రిజర్వాయర్ పర్యాటక కేంద్రంగా ఇప్పటికే పేరుగాంచిందని, అభివృద్ధి చెందుతున్న దశలో భవిష్యత్తుకు ఉపయోగపపడేవిధంగా రోడ్డు ఉండాలంటే వెడల్పు చేయాలని, అలాకాకుండా తగ్గించి నిర్మాణాలు చేపట్టే విధానాన్ని వెంటనే విరమించుకోవాలని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకోవడంతో పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పధకానికి దరఖాస్తు చేసుకోండి: మాదినేని సునీత

వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలో, మండల పరిధిలో అర్హులైన పేదలకు తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్ళు కట్టుకునేందుకు చేయూతనందిస్తున్నారని కౌన్సిలర్ మాదినేని సునీత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ గృహలమ పథకం కోసం మహిళ పేరుతో సొంతింటి స్థలం, భర్త పేరు మీద సొంతింటి స్థలం, స్థ ధృవీకరణ పత్రంతో పాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, నివాస ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, కుల ధృవీకరణ, బ్యాంకు అకౌంటు పత్రాలకు సంబంధించి జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేసి ఈ నెల15వ తేదీఈలోపు మండల పరిధిలోని తహాశీల్దార్ కార్యాలలయంలో, మున్సిపాలిటీ కార్యాలయంలో అందజేయాలని, ఒకవేళ ఇంట్లో మహిళలు ఎవరూ లేకపోతే ఆ ఇంట్లో ఉన్నవారు పురుషుల పేరు మీద దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు ఫారాలు మీసేవా కేంద్రాల వదనద ఉన్నాయని, ప్రజలు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పంచాయితీ సిబ్బంది తాత్కాలికంగా సమ్మె విరమణ



ముదిగొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త : మండలంలోని గ్రామ పంచాయితీ సిబ్బంది గత 34 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం విధితమే కాగా మంగళవారం పంచాయితీ కార్మికులను రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చర్చలకు పిలిచి మంత్రి తన పరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తానని తన పరిధిలో లేని విషయాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని హామీ ఇవ్వడంతో మంగళవారం జేఏసీ చైర్మన్ భాస్కర్ గ్రామ పంచాయితీ సభ్యులతో చర్చించి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం తెలిపారు.

## న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కారేపల్లి మండల పరిషత్ కార్యాలయం కేంద్రంలో 30రోజులుగా గ్రామ పంచాయితీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. మండల కో ఆర్డినేటర్ షేక్ అప్సర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్షనాయక్‌లు సమ్మె శిభిరాన్ని సందర్శించి వారితో మాట్లాడుతూ... గ్రామ పంచాయితీ వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేసి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయబద్దమైనదని, కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని, కార్మికులకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ. 19వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాదంలో మరణిస్తే వారికి కుటుంబాలకు రూ. 10లక్షలు ఆర్థిక సాయం అందించాలని ఈ సందర్బంగా వారు డిమాండ్ చేశారు.

## నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : సింగరేణి మండలం వెంకటయతండా గ్రామానికి చెందిన ఆంగోత్ కుమార్ తండ్రి బన్సీలాల్ ఇటీవల మృతి చెందడంతో మంగళవారం జరిగిన దశదిన కర్మకు మండల టీఆర్ఎస్ నేతలు హాజరై నివాళులర్పించారు. వెంకటయ్య తండా గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ఆంగోత్ కుమార్ తండ్రి బన్సీలాల్ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, మాలోత్ కిషోర్, నాయకులు అజ్మీర వీరన్న, అజ్మీర బిక్కులాల్, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రగు, యువజన నాయకులు గుగులోతు హారు, బానోత్ మంగిలాన నాయక్, సాయి, స్దానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



వైరా,ఆగస్ట్08,ప్రభాతవార్త: మణిపూర్‌లో ఆదివాసం మహిళలపై జరుగుతున్న చర్యలకు బాధ్యులైన ముఖ్యమంత్రి బిరేన్‌సింగ్ రాజీనామా చేయాలని, మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి అన్నారు. మంగళవారం ఐద్వా వైరా పట్టణ ముఖ్యుల సమావేశం వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో ఉప్పెర్ల రాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం ఆదివాసి గిరిజనులపై అగ్రవర్ణ మైతిలను ఉసిగొలిపి దాడులు చేస్తున్నారని, అక్కల ప్రజలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను స్వదేశంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మణిపూర్ జరుగుతున్న దాడులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్రమోడీ రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేరుగు రమణ, గుడిమెట్ల రజిత, బత్తుల ప్రమీల, చావా కళావతి, అమృతమ్మ, క్రిష్ణకుమారి, కోటమ్మ, సరస్వతి, సుజాత, అమరావతి, దుర్గ, సునీత, కోటేశ్వరి, ధనమ్మ, మంగతాయారు, అమృత, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీసీ లోన్లు పంపిణీ

ముదిగొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులవృత్తుల ఆర్థిక చేయూత నిమిత్తం మొదట విడతగా ముదిగొండ మండలంలో అర్హులైన 48మంది లబ్దిదారులు నేడు శ్రీ వాసవి కళ్యాణమండపం, మదుర నందు మధ్యాహ్నం 2న్నర గంటల సమయంలో హాజరు కావాలని మండల పంచాయితీ అధికారి సూర్యనారాయటప ఓర ప్రకటనలో తెలిపారు.




## శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో వేలం పాటలు



కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలోని శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో దుకాణాలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రసన్ట బోర్డు చైర్మన్ పర్సా పట్టాభి రామరావు, ఈవో వేణుగోపాలచార్యులు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆలయం వద్ద వారు మాట్లాడుతూ.... అక్టోబరు 20 నుండి 30 వరకు ఆలయం వద్ద దసరా మహోత్సవంలో భాగంగా 11రోజుల పాటు జాతర ఘనంగా జరుగుతుంనద్నారు. వివిధ రకాల దుకాణాల లైసెన్స్ హక్కులు పొందేందుకు ఈ నెల 11న వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆలయ కమిటీ నియమ నిబంధనల మేరకు ధరావత్ సొమ్ము చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని వారు కోరారు.

## గృహాలక్ష్మీకి దరఖాస్తులు చేసుకోండి

కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : సింగరేణి మండలానికి అర్హులైన వారందరూ గృహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్థిక సహాయం కోసం గృహాలక్ష్మీ పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలని తహాశీల్దార్‌ని సురేష్‌కుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా కారేపల్లి మండల రెవిన్యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... సొంత స్దలం కలిగి ఉండి, ఇల్లు లేని వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, కుల, నివాస సర్టిఫికెట్లు, బ్యాంకు ఖాతా పుస్తకం, నివాస స్దలానికి సంబందించిన కాగితాలు, సదరం సర్టిఫికెట్ జిరాక్స్ కాఫీలు జత చేసి ఈనెల 10 తేదీ లోపు మండల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.

## ఎస్సైగా ఎంపికైన కేతారపు కళ్యాణి



కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కేతారపు కళ్యాణి సివిల్ ఎస్సైగా శిక్షణ అర్హత సాదించారు. ఆమె కారేపల్లి కవిత ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదివారు. 2020లో కాన్సిస్టేబుల్‌గా ఎంపికై లక్ష్మీదేవిపల్లి లో విధులు నిర్వహిస్తూ పట్టుదలతో చదివి, ఇటీవల వెలువడిన ఫలితాలలో సీవిల్ ఎస్సైగా ఎంపికైయ్యారు. ఆమె ఆర్పీఎస్, ఎక్సైజ్, బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా కూడా ఎంపికైనా సివిల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ, పరీక్షలు రాసి ఎస్సైగా ఎంపికైయ్యారు. కళ్యాణి మాట్లాడుతూ.... ఇష్టపడి చదివితే పెద్గఆ కష్టపడకుండానే ఏదైనా సాధించవచ్చున్నారు. కళ్యాణి ఎస్సైగా అర్హత సాధించడం పట్ల తల్లిదండ్రులతో పాటు, గ్రామస్తులు, స్నేహితులు, బంధుమిత్రులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## శ్రమదానం చేసిన పంచాయతీ కార్మికులు



కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 34రోజులుగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న క్రమంలో కారేపల్లి మండల పంచాయితీ కార్మికులు మంగళవరాం ప్రభుత్వ కార్యాలయాలలో శ్రమదానా కార్యక్రమం నిర్వహించి తమ నిరసనను తెలిపారు. న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమెదింప చేయాలని వారు ఈ సందర్బంగా కోరారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయంలో చెత్త మొక్కలను తొలగించి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొమరయ్య, మురళి, శ్రీను, సత్యం, సుక్య తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి



<u>పెనుబల్లి, ఆగస్టు 08, ప్రభాతవార్త</u>

గృహలక్ష్మి పథకానికి అర్హులైన లబ్దిదారులు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన సరైంది కాదని, గడువు ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం పెనుబల్లి మండల కమిటి సమావేశం మంగళవారం మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాజిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 59, వైన్‌షాప్‌ల దరఖాస్తులకు మాత్రం 20 రోజుల నుండి 30 రోజుల వరకు గడువు ఇస్తుంది కానీ ప్రభుత్వం నుండి పేదలకు సంక్షేమ పథకాలు అందే విషయంలో మూడు రోజుల నుండి ఐదు రోజుల వరకు దరఖాస్తులు చేసుకోవాలని టార్గెట్ పెట్టడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు పొందాలంటే కుల ధృవపత్రాలు, ఆధాయ సర్టిఫికేట్లు తప్పనిసరి, లబ్దిదారుడు మీ సేవలు దరఖాస్తు చేసిన తరువాత సర్టిఫికేట్లు పొందాలంటే 10 నుంచి 15 రోజులు సమయం పడుతుందన్నారు. గతంలో బిసి ఋణాల విషయంలో కూడా కుల ధృవీకరణ పత్రం, ఆదాయ సర్టిఫికేట్ సరైన సమయంలో ఇవ్వకపోవడం వలన నిజమైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోలేకపోయారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఈ నెల 20వ తేదీ వరకు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం, కుంజా రాములు, రాజనేని మంగమ్మ, పోతిని సత్యనారాయణ, వి. బజారు, రమణయ్య, నల్లబోతుల కృష్ణ, రేగుల వెంకటేశ్వరరావు, పోతిని కారయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బీసీలకు రెండు నియోజకవర్గాలు కేటాయించాలి



<u>సత్తుపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:</u>

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక శాతం బీసీ కులాలు ఉన్నందున రానున్న ఎన్నికలలో బీసీలకు రెండు నియోజకవర్గాలు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను కలిసి మంగళవారం వినతిప్రతం అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలు ఉండగా, 3 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానం జనరల్ ఉండుగా, 56 శాతం ఉన్నటువంట బీసీ కులస్థులకు కనీసం రెండు నియోజకవర్గాలు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. రానున్న ఎన్నికలలో ఏ పార్టీ అయితే ఎక్కువ సీట్లు బీసీలకు కేటాయిస్తుందో వారి ఉంటే బీసీలు నడుస్తారని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమాచారి, బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెండ్ ఎల్. పుల్లారావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సుగుణ, ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు నాగేశ్వరరావు, రామకృష్ణ, సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు మరియు ఆ సంఘం నాయకులు బి. వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

# ఆంజనేయ ఆలయంలో కొండూరు దంపతులు పూజలు






<u>సత్తుపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:</u>

పట్టణంలో హనమాన్ నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వినర్, ఖమ్మంజిల్లా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు కొండూరు సుధాకర్ ఆయన సతీమణి రత్నకుమారి లు మంగళవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ నగర్‌లోని పలు కుటుంబాలవారిని కలుసుకొని ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలు ప్రకటించిన కాంగ్రెస్ మాన్ ఫెస్టోలో ఉన్న పథకాలను గడపగడపకు వెళ్లి కొండూరు సుధాకర్ దంపతులు వివరించారు. తాను ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి ప్రజలకు సేవ చేయాలని వచ్చానని మీ ఆశీస్సులు మాకు భవిష్యత్‌లో ఉండాలను సుధాకర్ దంపతులు కోరారు. వారితో పాటు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్‌లు మందపాటి జ్యోతి రవీంధర్‌రెడ్డి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, టెక్స్‌మో కృష్ణారెడ్డి, ధరావత్ నాగరాజు, వెంకటరెడ్డి, మండల పార్టీనాయకులు పలువురు పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ పథకం గడవు పెంచండి: దండు



<u>సత్తుపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:</u>

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల గడువు ఈ నెలాఖరు వరకు పెంచాలని, సీపీఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ మంగళవారం ప్రభుత్వాన్ని కోరారు. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షలు సహాయంగా అందించేందుకు ఈ గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకానికి ప్రభుత్వం కేవలం రెండు రోజులు మాత్రమే సమయం ఇవ్వడం నిరుపేదలకు ఇది సహాయం చేసినట్లు కాదని, ఈనెలాఖరు వరకైనా గడువు ఇస్తే పేదలు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంటుందని దండు అన్నారు. ఈ రోజు నుండి 10వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకోవాలని గడువు ఇవ్వడం వల్ల దరఖాస్తు దారుడు కుల, ఆధాయ పత్రాలను జత చేయాలని చెప్పడం ఈ రెండు రోజుల వ్యవధిలోనే కుల, ఆధాయ సర్టిపికెట్లు అందే అవకాశం ఉండదని ఈనెలాఖరు వరకు గడువు పెంచి ఒకొక్క ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 9 సంవత్సరాలుగా ప్రజలు ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని, కేవలం రెండు రోజుల సమయం ఎలా సరిపోతుందని, ఈ వ్యవధిలోనే ప్రభుత్వం కుల, ఆధాయ, నివాసం సర్టిఫికెట్లు జత చేయాలని కండీషన్ పెట్టడం వల్ల ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకునే వారు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ, మీ సేవా కార్యాలయాల చుట్టూ ప్రదర్శనలు చేయాల్సి వస్తుందని దండు ఆదినారాయణ పేర్కొన్నారు.

## 2వ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

<u>గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:</u>

గత15 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్దతిలో సెకండ్ ఏఎన్‌ఎంలుగా విధులను సక్రమంగా నిర్వర్తిస్తు ప్రజలకు సేవలందిస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని 2వ ఏఎన్ఎంలు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం 2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని పోస్టుకార్డులపై ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖలు రాసారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్క చేయక ప్రజల ప్రాణాలను నిలపడానికి మా ప్రాణాలనుఎదురెడ్డి ఆదుకోవడం జరిగిందన్నారు.




## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించిన డిఆర్‌డిఓ



<u>కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త</u>

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతోటి ఫుడ్ ప్రాసెసింగ్ భాగంగా కప్పలబంధంలో బిస్మిల్లా ఫ్లోర్ మిల్లు ఎస్‌కె. మైబు బిల్లు కల్లూరు గ్రామపంచాయితీలో రాధారాణి ఫ్లోర్ మిల్లు, పిండి మిల్లు, అల్లం పేస్ట్ తయారీ ఏర్పాటు చేసిన యూనిట్లను డిఆర్‌డిఓ ఎం. విద్యాచందన పరిశీలించారు. బ్యాంక్ అనుసంధానం 35 శాతం సబ్సిడి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. రవికుమార్, కప్పలబంధం గ్రామ సర్పంచ్ నందిగం ప్రసాద్, సెర్ఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డి. శ్రీనివాస్, ఏపిఎం ఎం. వెంకట్రామారావు, సీసీలు వెంకట్రావమ్మ, శ్యామలాదేవి, గ్రామ సెక్రటరి తదితరులు పాల్గొన్నారు.

## పాయ్‌పూర్‌లో గడప గడపకు కాంగ్రెస్



<u>కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త</u>

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పాయ్‌పూర్ గ్రామంలో మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో యాస వెంకటేశ్వరరావు, మాటూరి జనార్ధన్, మద్దినేని లోకేష్, అభిలాష్, వైకుంఠం శ్రీనివాస్, మోహన్‌నాయక్, నేపాల్ కృష్ణ, ఓబుళరావు బంజార, మాలోత్ నరసింహారావు, జమలయ్య, రమేష్, బానోత్ లాల్‌సింగ్, కార్యకర్తలు తదితరులున్నారు.

## అన్నదానం అభినందనీయం: అపురూప



<u>తల్లాడ, ఆగస్టు 08, ప్రభాతవార్త</u>

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయం అని యూనియన్ బ్యాంక్ మేనేజర్ అపురూప అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తల్లాడలో సాధన కమిటి నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని, ఇటువంటి బృహత్తర కార్యక్రమం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటి అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం నేతృత్వంలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిహెచ్ ఎస్సీ అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శి మేడి బసవయ్య, సహాయ కార్యదర్శి బోణాసి శ్రీనివాసరావు, అద్దంకి ప్రసాదరావు, గొల్లమందల దేవ, గుజ్జుపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభీష్టం మేరకే పాలేరు నుంచి పోటీ చేస్తా

## -గోదావరి జలాలను పాలేరుకు తీసుకు రావాలన్నదే లక్ష్యం-మాజీ మంత్రి తుమ్మల

*నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయమని ఈ ప్రాంత ప్రజలు అందరూ కోరుతున్నా రని వారి అభిష్టం మేరకు పోటీ చేస్తానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తాను చేసిన అభివృద్ధిని గ్రహించలేక పోవటం వలననే, గత ఎన్నికలలో తప్పు చేసామని ప్రజలు ఇప్పుడు భావిస్తున్నారని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి నందు కాంగ్రేస్ పార్టీకి చెందిన రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు





గూడవల్లి రామబ్రహ్మాం ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు. రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మాం, అదే గ్రామంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పిన్నబోయిన వెంకటేశ్వరరావు, నేలకొండపల్లి గ్రామంకు చెందిన ప్రముఖులు దగ్గుల రామాంజిరెడ్డి, మేళ్ళచెరువు హనుమంతరావుతో పాటు మరి కొందరు రాజకీయాలకు అతీతంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మద్దతు ప్రకటించారు. తుమ్మల వెంటే తాము ఉంటామని, తుమ్మల ఏపార్టీ నుంచి పోటీ చేసినా తాము మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. తుమ్మల నాగేశ్వరరావుకు తుమ్మల అభిమానులు, బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి జలాలను పాలేరుకు తీసుకు రావాలన్నదే తన జీవితాశయంగా ఆయన చెప్పారు. ఇందు కోసం సీతారామప్రాజెక్ట్‌ను పూర్తి చేసి పది నియోజకవర్గాలలోని పది లక్షల ఎకరాలను సాగులోకి తీసుకు రావాలన్నదే తన లక్ష్యమని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేసే అవకాశం తనకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇవ్వడం వలననే తాను చేయగలిగానని ఆయన అన్నారు. ప్రజలు అడిగినా అడగక పోయినా అభివృద్ధి పనులు చేసానని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన అవకాశాల మేరకు శక్తి వంచన లేకుండా కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి పాలేరు నియోజకవర్గంను అత్యంత ఖరీదైనదిగా తయారు చేసినట్లు ఆయన చెప్పారు. తిరుమలాయపాలెం మండలంలోని భక్తరామదాసు ప్రాజెక్టు నిర్మాణం ద్వారా రూ.3లక్షలుగా ఉన్న వ్యవసాయ భూముల ధరలు కోట్ల రూపాయలకు చేరడమే ఇందుకు నిలువెత్తు సాక్ష్యమని ఆయన అన్నారు. రూ.70కోట్ల నిధులతో పాలేరు పాత కాలువ లైనింగ్ చేయించడం ద్వారా 25 వేల ఎకరాలలో నేడు రెండు పంటలు పండించి రైతులు ఆనందంగా ఉన్నారని ఆయన చెప్పారు. అభివృద్ధిని తాత్కాలిక అవసరాలకు పరిమితం చేయకుండా శాశ్విత నిర్మాణాలను చేపట్టడం ద్వారా భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రజలు అందరు తనను తిరిగి పాలేరులో పోటీ చేయమని కోరడం ఎంతో శుభపరిణామమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, జొన్నలడ్డ రవికుమార్, జూకూరి గోపాలరావు, మండల బిఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మైసా శంకర్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల శ్రీనివాసరావు, ఏటుకూరి ప్రకాశరావు, సూరపనేని రామకృష్ణ, ఎనికె జానకిరామయ్య, కాసాని నాగేశ్వరరావు, కొమ్మూరి నరేష్, ముత్తినేని వీరయ్య, గెల్లా జగన్‌మోహన్‌రావు, జివి సుబ్రమణ్యం, గుడిపాటి ముక్కంటి, కోనేరు కిశోర్, పావులూరి వెంకటేశ్వరరావు, గుడిమళ్ళ మధు, కడియాల నరేష్, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, మండల సిపిఐ

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇండ్లను మంజూరు చేయాలి

*కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి ఇన్‌చార్జీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు మంగళవారం డిమాండ్ చేశారు. చాలా కాలంగా అర్హులైన వారు ముఖ్యంగా పేదలు కొత్త రేషన్ కార్డుల కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. అదే విధంగా ఇండ్ల స్థలాల కొరకు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు కొరకు కూడా వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్షణమే వారికి రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, పోడు భూములకు పట్టాలను అందించి ఎన్నికలకు ముందు అనంతరం చేసిన వాగ్దానాలను ప్రభుత్వ అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. గృహాలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకునే గడువుప్రభుత్వం వారం రోజుల పాటు పొడిగించాలని అన్నారు. కేవలం మూడు రోజులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం ఇవ్వడం తగదని అన్నారు.

## టేకులతండాలో రాగి జావా

*కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*



టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రాగి జావా అందించడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఎం.రాజు, సపావట్ కిషన్, పంచాయితీ కార్యదర్శి ఎం.సురేష్‌లు జావా పంపిణీని ప్రారంభించారు. మారుమూల పల్లెలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయమే పొలం పనులకు వెళ్ళి పోవడంతో విద్యార్థులు కొంత మంది ఉదయం భోజనం చేయకుండానే పాఠశ్శాలలకు వచ్చేస్తున్నారు. విద్యార్థులు అందరికీ చక్కటి పోషక విలువలు అందించే ఈ రాగి మాల్ట్ ను అందరికి అందించిన ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి ,కలెక్టర్‌కి, డీఈవోకి, ఎంఈవోకి ధన్యవాదాలు తెలిపారు.

## పేదల పక్షపాతి ఎమ్మెల్యే కందాళ : దీప్తి రెడ్డి



*తిరుమలాయపాలెం, ఆగస్టు 8, ప్రభాతవార్త :*

పేద ప్రజల అన్న పేద విద్యార్థులు అన్న ఆపదలో ఉన్న కుటుంబాలున్న కందాళ ఉపేందర్‌రెడ్డి ముందుగా చెల్లించి పోతాడని వారి పట్ల ఎంత దయా హృదయంతో సహాయం చేసేందుకు అహర్నిశలు కృషి చేసాడని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కూతురు దీప్తిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులకు రాజారం, పైనంపల్లి., జూపేడ, బచ్చోడుతండా గ్రామాల్లో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ.... మొదటి నుండే పేద ప్రజలు ఆపదలో ఉన్న వ్యక్తులు పేద విద్యార్థులంటే ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి ఎంతో ప్రేమని వారి పట్ల ఎంతో దయ హృదయం కలిగి ఉంటారన్నారు. కందాళ ఫౌండేషన్ ద్వారా పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న రూ. 28,000 మంది విద్యార్థులకు సుమారు రూ. 70లక్షల వ్యయంతో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసినట్లు, ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాల్లేకుండా ఉన్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు రూ. లక్షల ఖర్చు చేసి కోచింగ్ నిర్వహించి ఎంత మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాషబోయిన వీరన్న, ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, దొడ్డ స్టాలిన్‌రెడ్డి, ఎంపీటీసీ శంకర్‌నాయక్, సర్పంచ్ భాషబోయిన శైలజ, బానోతు శ్రీను, ఆర్మీ రవి, దరావత్ బిక్షంనాయక్, రామసహాయం, హరితరెడ్డి పాల్గొన్నారు.




## చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం



*నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*

చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.రాములు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల నందు చదువుతున్న తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ బ్యాగ్‌లు, నోటు పుస్తకాలు, ఇతర సామాగ్రిని ఆయన పంపిణీ చేసారు. చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ఐ రవికుమార్ వెనిగళ్ళ, రేణుక దంపతులు దాతల సహకారంతో నేలకొండపల్లి మండలంలోని 250 మంది అనాథ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందచేసారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పసుమర్తి రంగారావు, సభ్యులు దొడ్డ సీతారామయ్య, ముత్తినేని సురేష్, దొడ్డపునేని కృష్ణారావు, సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాసరావు, చంద్రకాని నవీన్, షేక్.రషీద్, వివిద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ భవనాలను పరిశీలించిన నాయకులు

*కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి మండల, జిల్లా, జిల్లా నాయకులు మంగళవారం సందర్శించారు. సుమారు రూ.25లక్షలతో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాసిరకంగా, తూతూ మంత్రంగా పనులను చేపట్టడం జరిగిందని ఆరోపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వైద్యశాలలోని గదులన్నీ కురుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకంగా మరమ్మత్తు పనులు నిర్వహించిన సంబంధిత కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ ను ప్రభుత్వం రద్దు చేయాలని, పర్యవేక్షణను విస్మరించిన ఏఈని విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి డిమాండ్ చేసింది. మొక్కుబడిగా నిర్వహించిన పనులపై డాక్టర్ ఎన్.చందనకు లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామేపల్లి మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందుల ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పీ ఇల్లందు నియోజకవర్గం ఇన్‌చార్జీ పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, మామిడాల మోహన్‌రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై, సీఐలను కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్

*కామేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*



కామేపల్లి నూతన ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్, సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డిలను కామేపల్లి ఇన్‌చార్జీ సర్పంచ్ అజ్మీరా అర్జునా, ఇన్‌చార్జ్ ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావులు మంగళవారం మర్యాదపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన మద్యం పాలసీ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8 – ప్రభాతవార్త:** నూతన మద్యం పాలసీ ధరఖాస్తుల ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం బాబూక్యాంప్‌లోని ఆబ్కారీ కార్యాలయంలో ధరఖాస్తుల ప్రక్రియను తనిఖీ చేశారు. నూతన మదనయం దుకాణాలకు మంగళవారం 2 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా అధికారి జానయ్య తెలిపారు. ధరఖాస్తుల స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. కలెక్టర్ చేతుల మీదుగా ధరఖాస్తుదారులకు ఎంట్రీ పాస్ అందజేశారు.





ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మొత్తం 25 ధరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నోటిఫికేషన్ విడుదల కాగా ఈ నెల 18వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అన్ని పని దినాల్లో ధరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని చెప్పారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకం

**పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి...**

**అధికారులకు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాలు**

**ఖమ్మం, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకమని జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. డీపీఆర్సీ సమావేశ మందిరంలో ఏఈవోలు, సీసీఎల్‌ఏ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎన్నికల కంట్రోల్ రూమ్, వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణపై చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల ప్రక్రియ కీలకం కావున ఏ దశలోనూ తప్పిదానికి తావివ్వకూడదనే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో 99శాతం సక్సెస్ అయినా ప్రశంసలు రావని, 1శాతం పొరపాటు జరిగిన దాని ప్రభావం మొత్తం ఎన్నికల ప్రక్రియ పై పడుతుందని అన్నారు. స్వేచ్ఛయుత వాతావరణం, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 1459పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ దిశగా జిల్లాలో 750పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కౌన్సిలింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. వెబ్ కాస్టింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి నుండి జిల్లా ఎన్నికల అధికారి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణ చేస్తుందన్నారు. పోలింగ్ డే చాలా ముఖ్యమని జాగ్రత్తగా ఉంటూ పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ పట్ల అన్ని చర్యలు నిబందనలు మేరకు చేపట్టాలని, ఎన్నికల విధులను ఏ దశలోను లైట్‌గా తీసుకోవద్దని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8 – ప్రభాతవార్త:** డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎస్పీ కార్యాలయంలో మంగళవారం జరిగిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో జిల్లా ప్రజల సమస్యలు, ఫిర్యాదులను ఎస్పీ వినీత్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మొత్తం 19 మంది బాధితులు తమ సమస్యలు, ఫిర్యాదులు తెలిపారు. భూ తగాదాలకు సంబంధించి 6, వ్యక్తిగత విషయాలకు సంబంధించి 4, సాధారణ సమస్యలు 3, చీటింగ్ కేసులకు సంబంధించి 5, లోన్ యాప్‌కి సంబంధించి 1 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు.

# పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయి : ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8 – ప్రభాతవార్త:** పదోన్నతులు బాధ్యతలను మరింత పెంచుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఇటీవల హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన 9 మందిని కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ కార్యాలయంలో వారిని ఎస్పీ అభినందించారు. ఓఎస్డీ కార్యాలయంలో పనిచేస్తున్న రవి, రామ కోటేశ్వరరావు, రామనాథం, రాంబాబు, సురేష్, ఇంద్రలాల్, వాంకుడోత్ రవి, యేసు, రాజేష్ ఖన్నాలకు పదోన్నతులు కల్పిస్తూ ఇటీవల ఐజీ, డీఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయని, పోలీస్‌శాఖలో నిబద్ధతతో నిజాయితీతో పనిచేసే వారికి ఎల్లప్పుడు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల ఎస్పీ ఆపరేషన్ సాయి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్‌లు లేకుండా తిరుగుతున్న 84 ద్విచక్రవాహనాలు పట్టివేత

**-వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో స్థానిక ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్‌లు లేకుండా తిరుగుతున్న 84 వాహనాలను స్వాధీనం చేసుకుని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ పరితోష్ పంకజ్ వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి వాహనాలకు నెంబర్ ప్లేట్లు వేంపించి పట్టుకున్న వాహనాలను వదిలి వేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. ఇప్పటి నుండి ప్రతి రోజు వాహన తనిఖీలు జరుగుతాయని, రాష్ డ్రైవింగ్, నైట్ పెట్రోలింగ్‌పై, ప్రధాన రద్దీ ప్రాంతాల్లో ఆటోలు ఎక్కడ పడితే అక్కడ ఆపడంపై ప్రత్యేక దృష్టి పెట్టి కేసులు నమోదు చేస్తామని ఏఎస్పీ తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలి

**-రాష్ట్ర గురుకులం కార్యదర్శి డాక్టర్ నికోలస్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల పాఠశాలల, కళాశాలలో చదువుతున్న విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గురుకులం కార్యదర్శి డాక్టర్ నికోలస్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా గురుకులం ఆర్‌సిఓలు, ప్రిన్సిపాల్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థులు ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఎవరిని ఇంటికి పంపించకుండా వారిని దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువెళ్లి వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు. అయితే డిఎంహెచ్‌ఓకు సంప్రదించి ప్రతి గురుకులాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చూడాలని, వైట్ రేషన్ కార్డు ఉంటే అన్ని సేకరించాలని ముఖ్యంగా గోదావరి పరిసర ప్రాంతాలలో ఉన్న గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరిని వరద ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలని, పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని, విషపూరిమతైన కిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని అందుకు రాత్రిపూట పిల్లలను ఎవరిని బయటకు రాకుండా చూడాలని, పాఠశాలల్లో కరెంటు, ఫ్యాన్లు తప్పనిసరిగా ఉండాలని, కరెంటు పోయిన సమయంలో దోమలు ప్రభలే అవకాశం ఉన్నందున మస్కిటో కాయిల్స్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ప్రతి ఇన్స్టిట్యూషన్లఓ వెల్నెస్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని, మెను ప్రకారం పౌష్టికారమైన ఆహారం సమయానుకూలంగా అందించాలని, మంచి నీటిని వేడి చేసి తాగేలా చూడాలని ఆయన అన్నారు. అనంతరం ఆర్సిఓ డేవిడ్‌రాజు మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ నడుస్తునందున ఇప్పటికే అన్ని గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌లకు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, తమరి ఆదేశాల ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని గురుకులం కార్యదర్శికి వివరించారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఇల్లందు, ఇల్లందు టౌన్,
పాల్వంచ రూరల్,
భద్రాచలం టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం బ్యూరో ఇన్‌చార్జ్
సెల్: 8008003364
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా